గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 149, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, గురువారం - 04- జూలై - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2లో

### ఇది ముమ్మాటికీ
## ప్రభుత్వ హత్యే

- మరో చేనేత కార్మికుడు ఆత్మహత్య..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేనేత రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది
- చేనేత కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి



### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ
## కవితకు షాక్..

జ్యుడీషియల్ కస్టడీ మరోసారి పొడిగింపు!

ఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. ఆమె కస్టడీని జులై 25 వరకు పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసిన నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆమెను కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ కేసు విచారణను రౌస్ అవెన్యూ కోర్టు జులై 25కు వాయిదా వేస్తూ, అప్పటి వరకు ఆమె కస్టడీని పొడిగించింది.


2లో

### డీకే శివకుమార్ తో
## వైఎస్ షర్మిల భేటీ

- ఈ నెల 8న తన తండ్రి వైఎస్ 75వ జయంతి కార్యక్రమానికి విచ్చేయాలని ఆహ్వానం
- విజయవాడలో ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడి

# త్వరలో జిల్లాల పర్యటన

- శాఖల పనితీరుపై పట్టు సాధించాలి
- ఉన్నతాధికారులు జిల్లాల పర్యటనలకు వెళ్లాలి
- అవసరమైతే ప్రక్షాళన చేయండి
- ఉన్నతాధికారులు ఒక్కొక్కరు ఒక్కో ఫ్లాగ్‌షిప్ ఐడియా ఇవ్వాలి
- కరమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటించాలి
- సీఎంఓ సూచనలు పాటించాలి..సొంత నిర్ణయాలతో సర్కారుకు చెడ్డపేరు తేవొద్దు




హైదరాబాద్: 'ఎన్నికల కోడ్ కారణంగా వంద రోజులు ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయి. ఇకపై ఉన్నతాధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలి. ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు క్రమశిక్షణ పాటించాలి. ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. సమయపాలనను తప్పనిసరిగా పాటించాలి. ప్రతిరోజూ పనివేళల్లో సచివాలయంలో అందుబాటులో ఉండాలి. కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికో రోజు విధిగా జిల్లాల పర్యటనలకు వెళ్లాలి. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలి. కార్యక్రమాల అమలు, పనుల పురోగతిని తెలుసుకోవాలి. చాలా జిల్లాల్లో కలెక్టర్లు కార్యాలయాలు దాటడం లేదు. కలెక్టర్లు విధిగా క్షేత్ర పర్యటనకు వెళ్లేలా సీఎస్ చూడాలి. ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే మిగతా..2లో

## పదేళ్ల ఎన్డీఏ పాలన పూర్తి..

### మరో 20 ఏళ్ల పాలన మిగిలే ఉందన్న మోదీ


2లో

- రాజ్యసభలో ప్రతిపక్షాల ఆరోపణలకు ప్రధాని కౌంటర్
- అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఇప్పుడు ఈ సభలో ఉన్నానని వ్యాఖ్య
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా రాజ్యసభలో స్పీచ్

## హై లెవెల్ కమిటీలో చర్చిస్తాం



- నిధులు మళ్లిస్తే సహించం..
- వైసీపీ పాలనలో గ్రామాల నుంచి నిధులు
- మళ్లింపు తప్పితే ఇచ్చింది లేదు
- నిధులు, పథకాలు, రావాల్సిన వాటాలు
- ఆర్థిక బలంతోనే పంచాయతీల్లో అభివృద్ధి
- ఆడ బిడ్డల అదృశ్యం మీద ప్రత్యేక సెల్
- గత ప్రభుత్వం ఆడబిడ్డలు అదృశ్యం
- జల్ జీవన్ మిషన్ నిధులతో దృష్టి
- రాష్ట్రమంతటా తాగు నీరు అందిస్తాం
- కాలుష్యరహిత పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం
- కాకినాడ జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమీక్ష
- తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# ప్రజావేదిక నుంచి విధ్వంసం ప్రారంభించాడు

- రాజధాని విధ్వంసంతో భవిష్యత్తును నాశనం చేశాడు
- అమరావతి ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కష్టమంతా వృథా అయిందనే బాధ ఉంది
- ఇన్వెస్టర్లకు ఆ భూతం, ఆ దుర్మార్గుడు ఇంకా ఉంటాడనే భయం ఉందని వ్యాఖ్య
- 2004లో నేను కంటిన్యూ అయి ఉంటే హైదరాబాద్ వేరే లెవల్లో ఉండేదన్న చంద్రబాబు



అమరావతి: 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక ఎంతో అభివృద్ధి చెందాల్సిన రాజధాని అమరావతిలో విధ్వంసం సృష్టించారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. రాజధాని అమరావతిపై ఆయన బుధవారం శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అమరావతి కోసం తాము పడిన కష్టం అంతా వృథా అయిందన్నారు. అయిదేళ్ల తర్వాత అమరావతిని చూసినప్పుడు మిగతా..2లో

# ప్రత్యేక హోదా కోసం నిజంగా పోరాడగలరా..?

వైఎస్ జగన్ ప్రత్యేక హోదా కోసం నిజంగా పోరాడతారా లేక ఆయన చేస్తున్న ప్రయత్నాలు కేవలం రాజకీయ వేషాలు మాత్రమేనా అన్నది ప్రశ్న. ఆయనపై ఉన్న అనేక అవినీతి కేసుల దృష్ట్యా, మోడీ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొనేందుకు ఆయన సిద్ధపడటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించడం కంటే టీడీపీని అణగదొక్కడంపైనే ఎక్కువ దృష్టి సారించిన జగన్ తన పోరాటాన్ని చంద్రబాబు నాయుడుతో..!!!!



విజయవాడ,కోస్తా లీడర్ ప్రతినిధి :2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సీపీ) వాగ్దానాలు,అంచనాల పర్వం కొనసాగిస్తూ అధికారంలోకి వచ్చింది. 2019 ఎన్నికలకు ముందు, ఆంధ్రప్రదేశ్‌కు "ప్రత్యేక హోదా" డిమాండ్‌తో వైఎస్ఆర్‌సిపి ఎంపీలు ధైర్యంగా పార్లమెంటుకు రాజీనామా చేశారు.

# 6వ భేటీ

### చంద్రబాబు లేఖపై సీఎం రేవంత్..!!


2లో

- హైదరాబాద్ లోని ప్రజాభవన్ వేదికగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం జరిగే అవకాశం
- రెండు తెలుగు రాష్ట్రాలతో ముడిపడిన అంశాలు, ఇప్పటిదాకా అపరిష్కృతంగా మిగిలిపోయిన అంశాలపై తెలంగాణ, ఏపీలకు ప్రయోజనం చేకూరేలా కలిసికట్టుగా నిర్ణయాలు

# పదేళ్ల ఎన్డీఏ పాలన పూర్తి..

## మరో 20 ఏళ్ల పాలన మిగిలే ఉందన్న మోదీ

ఢిల్లీ: ఎన్డీఏ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో తిప్పికొట్టారు. తమది 1/3 ప్రభుత్వమంటూ ప్రతిపక్షాలు అంటున్నాయని.. వారి మాట నిజమేనంటూ ఇప్పటికి కేవలం పదేళ్ల పాలన మాత్రమే పూర్తయిందని, మరో ఇరవై ఏళ్లు మిగిలే ఉన్నాయని రిటార్ట్ ఇచ్చారు. పరోక్షంగా మమ్మల్ని మరో ఇరవై ఏళ్లు అధికారంలో ఉండాలని కోరుకుంటున్నందుకు ప్రతిపక్షాలకు ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. ప్రతిపక్ష నేతల మాటలు నిజం కావాలని కోరుకుంటున్నట్లు మోదీ తెలిపారు. ఈమేరకు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాజ్యాంగం గొప్పదనాన్ని కీర్తిస్తూ.. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తాను ఇప్పుడు ఇక్కడ మాట్లాడగలుగుతున్నానని చెప్పారు. ఉభయ సభలలో కొంతమంది సభ్యులు రాజ్యాంగ ప్రతులను చేతులెత్తి ప్రదర్శిస్తున్నారని, అయితే, వారే రాజ్యాంగాన్ని వ్యతిరేకించారని చరిత్ర చెబుతోందన్నారు. దీనిపై రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఆయన అబద్ధాలు చెబుతూ పోతుంటే అడ్డుకోకుండా మీరు అనుమతిస్తున్నారు' అంటూ చైర్మన్ జగ్ దీప్ ధన్కడ్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. ఎన్డీఏ పదేళ్ల పాలన కేవలం అపెటైజర్ (భోజనానికి ముందు తీసుకునే ఆకలిని పుట్టించే పదార్థాలు) మాత్రమేనని మెయిన్ కోర్సు (భోజనం) ఇప్పుడే మొదలైందని అన్నారు. రాబోయే ఐదేళ్లలో మరిన్ని సంచలన నిర్ణయాలు తీసుకుంటామని, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. సభలో ప్రతిపక్షాల నినాదాల మధ్యే ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగించారు. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలంటూ ఇండియా కూటమి ఎంపీలు నినాదాలు చేశారు. అయినప్పటికీ చైర్మన్ తమ విజ్ఞప్తిని పట్టించుకోకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశారు.

# ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

హైదరాబాద్ : కాంగ్రెస్ సర్కారు పరిపాలనా వైఫల్యం వల్లే సిరిసిల్లలో మరో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక ఉరి వేసుకుని పల్లె యాదగిరి అనే కార్మికుడు ఆత్మ హత్య చేసుకోవడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేనేత రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేనేతకు అందించిన చేయూతను అర్ధాంతరంగా నిలిపివేయడంతోనే ఈ రంగంలో మరణమృదంగం మోగుతోందని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో పదేళ్ల తరువాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని, మళ్లీ సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తలెత్తిందని కొద్ది రోజుల క్రితం కేటీఆర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను, నేతన్నలకు ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో అందిన ప్రతి కార్యక్రమాన్ని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి. కేవలం గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నల ప్రాణాలు బలిపెట్టవద్దు. గతంలో నేతన్నలకు తమ పార్టీ, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఈ ఏడాది జూన్ 24వ తేదీన సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

# డీకే శివకుమార్ తో వైఎస్ షర్మిల భేటీ

అమరావతి: ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల బుధవారం కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో సమావేశమయ్యారు. బెంగళూరులోని ఆయన నివాసానికి చేరుకున్న షర్మిల ఈ నెల 8న తన తండ్రి, ఉమ్మడి ఏపీ దివంగత సీఎం వై.ఎస్. రాజశేఖరరెడ్డి 75వ జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. షర్మిల ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహను సైతం ఆహ్వానించారు. గతంలో తన తండ్రి పేరిట వైఎస్సార్ తెలంగాణ పార్టీని షర్మిల ఏర్పాటు చేయడం తెలిసిందే. అయితే 2023 డిసెంబర్ లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా కాంగ్రెస్ పార్టీకి సహకరించారు. అలాగే ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. దీంతో కాంగ్రెస్ అధిష్టానం ఆమెకు ఏపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. అలాగే లోక్ సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేసేందుకు వీలుగా కడప ఎంపీ టికెట్ కూడా ఇచ్చింది. అయితే ఆమె పరాజయం పాలయ్యారు.

# పూణేలో జికా వైరస్ : 6 పాజిటివ్ కేసులు నమోదు

పూణే : మహారాష్ట్రలో జికా వైరస్...ఏడిస్ ఈజిప్టై, ఏడిస్ అల్బోపిక్టస్ అనే రకాల దోమలు జికా వైరస్ వాహకాలుగా పనిచేస్తాయి. జికా వైరస్ ను 1952లో మొట్టమొదటిసారిగా ఉగాండాలో గుర్తించారు.కరోనా మహమ్మారి నుంచి తేరుకుంటున్న భారతీయులకు చేదు వార్త. ఇది ప్రాణాంతక వ్యాధి కాకపోయినప్పటికీ జి కా వైరస్ దుష్పరిణామాలు ఆందోళన కలిగిస్తుంది.మహారాష్ట్రలో జికా వైరస్ కలకలం రేగింది. ఒక్క పూణే నగరంలోనే 6 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. జికా వైరస్ బారిన పడిన వారిలో ఇద్దరు గర్భవతులు ఉన్నారు. పూణేలో మొదట ఓ డాక్టర్ కు, ఆయన టీనేజి కుమార్తెకు జికా వైరస్ పాజిటివ్ గా తేలింది. తాజాగా, ఆ డాక్టర్ కుటుంబం నివసిస్తున్న ప్రాంతంలోనే రెండు కొత్త కేసులు వెలుగు చూశాయి. ఆ ఇద్దరి శాంపిల్స్ ను పరీక్షించగా, జికా వైరస్ నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో, ఇరంద్ వాణే ప్రాంతంలో ఆరోగ్య శాఖ విస్తృతస్థాయిలో శాంపిల్స్ సేకరిస్తోంది.గర్భవతులకు జికా వైరస్ సోకితే, పర్యవసానాలు ప్రమాదకరంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. పుట్టే శిశువుపై ఈ వైరస్ ప్రభావం తీవ్రస్థాయిలో కనిపిస్తుందని, సాధారణం కంటే చాలా చిన్న తలతో శిశువులు జన్మిస్తుంటారని వివరించారు. శిశువుల్లో పుట్టుకతోనే వచ్చే ఇతర అసాధారణ ఆరోగ్య సమస్యలను కూడా ఈ వైరస్ కలిగిస్తుందని తెలిపారు.జికా వైరస్ అనేది దోమల కారణంగా వ్యాప్తి చెందుతుంది.

# 6న భేటీ : చంద్రబాబు లేఖపై సీఎం రేవంత్..!!



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు రాసిన లేఖపై తెలంగాణ సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారు. దీనికి సమాధానం ఇస్తూ చంద్రబాబుకు రేవంత్ కూడా లేఖ రాయనున్నారు. ఆ తర్వాత ఇద్దరు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ ఈనెల 6వ తేదీన తొలిసారిగా భేటీ కానున్నారు. హైదరాబాద్ లోని ప్రజాభవన్ వేదికగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం జరిగే అవకాశం ఉంది. పొరుగు రాష్ట్రంతో సఖ్యతగా ఉంటామని సీఎం రేవంత్ మొదటి నుంచే చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాలతో ముడిపడిన అంశాలు, ఇప్పటిదాకా అపరిష్కృతంగా మిగిలిపోయిన అంశాలపై తెలంగాణ, ఏపీలకు ప్రయోజనం చేకూరేలా కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుందామనే ధోరణిలో సీఎం రేవంత్ ఉన్నారు.అంతకుముందు తెలంగాణ సీఎం రేవంత్‌కు రాసిన లేఖలో ఏపీ సీఎం చంద్రబాబు ఏం ప్రస్తావించారో ఓసారి చూద్దాం.. "ఇరు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న విభజన అంశాలను పరిష్కరించుకుందాం. ఇందుకోసం ఈ నెల 6న హైదరాబాద్‌లో సమావేశమవుదాం. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా చాలా సమస్యలు అలాగే ఉన్నాయి. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ముఖాముఖి సమావేశాలతోనే ఇవి పరిష్కారమవుతాయి. రెండు రాష్ట్రాలు సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. విభజన హామీల పరిష్కారం కోసం కలిసి చర్చించుకోవడమే మంచిది. పరస్పర సహకారం తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుంది. పునర్విభజన చట్టం ప్రకారం ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమవుతోంది" అని పేర్కొంటూ తెలంగాణ సీఎం రేవంత్‌కు ఏపీ సీఎం చంద్రబాబు లేఖ రాశారు. ఈ లేఖ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ చేస్తున్న విశేషమైన కృషికి నా హృదయపూర్వక అభినందనలు. మీ అంకితభావం, నాయకత్వం తెలంగాణ ప్రగతికి, అభివృద్ధికి గణనీయంగా తోడ్పడుతాయి. తెలుగు మాట్లాడే రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా.. తెలుగు రాష్ట్రాల సుస్థిరమైన పురోగతి, శ్రేయస్సు కోసం పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం మన నిబద్ధత, సహకారం ఎంతో కీలకం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు పూర్తయ్యాయి. పునర్వ్యవస్థీకరణ చట్టం నుంచి ఉత్పన్నమయ్యే సమస్యల గురించి అనేక చర్చలు జరిగాయి. రెండు తెలుగు రాష్ట్రాల సంక్షేమం, పురోగతికి ఈ సమస్యలు పరిష్కారం కావాల్సిన అవసరం ఉంది" అని తెలంగాణ సీఎం రేవంత్‌కు రాసిన లేఖలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తావించారు.

# ప్రజావేదిక నుంచివిధ్వంసం ప్రారంభించాడు

మొదటి పేజి తరువాయి

తనకు ఎంతో బాధ కలుగుతోందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇంత కష్టపడితే రాజధాని పట్ల దుర్మార్గంగా వ్యవహరించారనే బాధ తనకు కలుగుతోందన్నారు. ఇది తనకు చేసిన ద్రోహం కాదని... జాతి ద్రోహమే అన్నారు. ఇక, రాజధానిని అభివృద్ధి చేసి... మాది అమరావతి అని చెప్పుకునే పరిస్థితి రావాలన్నారు.

### ఇన్వెస్టర్లకు ఆ భూతం, దుర్మార్గుడు ఉంటాడనే భయం ఉంది

హైదరాబాద్‌ను పదేళ్లు కామన్ క్యాపిటల్‌గా చేశారని... ఇప్పుడు అది తెలంగాణకు మాత్రమే రాజధాని అన్నారు. ఈలోగా అమరావతిని అభివృద్ధి చేసుకుని వుండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ ప్రభుత్వం తీరువల్ల పెట్టుబడిదారులకు నమ్మకం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మరలా సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడాలన్నారు. అలాగే, పెట్టుబడులు పెట్టేవారికి ఇప్పుడు భయం ఉందన్నారు. ఆ భూతం, దుర్మార్గుడు (జగన్‌ను ఉద్దేశించి) ఇక్కడే ఉంటాడు కదా... మేం రిస్క్ ఎందుకు చేయాలని వారు అనుకుంటారు కదా అన్నారు. అమరావతి బ్రాండ్ ఇమేజ్ పోయిందన్నారు. ఇప్పుడు ఎవరిని అడిగినా చేస్తాం.. చూస్తామని చెబుతున్నారని... ఇప్పుడు మనం ఆ నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు.

ఒక వ్యక్తి అధికారంలోకి వచ్చి భావితరాల భవిష్యత్తును నాశనం చేశారు

ఒక వ్యక్తి అధికారంలోకి వచ్చి... భావితరాల భవిష్యత్తును నాశనం చేశారని జగన్‌ను ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రజలు ఏం చేశారని రాజధానిలో విధ్వంసం సృష్టించారని ప్రశ్నించారు. మనం ఎన్ని చేసినా ఆ దుష్టశక్తి నుంచి అమరావతిని ఈ అయిదేళ్లు కాపాడుకోలేకపోయామన్నారు. కానీ ఇప్పుడు మనం అభివృద్ధి చేసుకునే సమయం వచ్చిందని చెప్పారు. మన యువతకు... ఇక్కడ అవకాశాలు లేక బయటకు పోతే పర్లేదు.. కానీ అవకాశాలు ఉండి బయటకు ఎందుకు వెళ్లాలన్నారు. అసలు రాజధానిని ధ్వంసం చేసిన వ్యక్తికి ఇక్కడ ఉండే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. అసలు ఇలాంటి వ్యక్తి రాజకీయాలకు అర్హుడా? అని మండిపడ్డారు. రాజధాని పరిస్థితి ఐదేళ్ల క్రితం ఎక్కడ ఉందో ఇప్పుడూ అక్కడే ఉందన్నారు. ఇంకా చెప్పాలంటే డ్యామేజ్ చేశారని ఆరోపించారు.

### ప్రజావేదిక నుంచి విధ్వంసం ప్రారంభం

2019లో అధికారంలోకి వచ్చాక ప్రజావేదిక కూల్చివేత నుంచి విధ్వంసం ప్రారంభమైందని మండిపడ్డారు. ఆ తర్వాత మూడు రాజధానుల ప్రకటన, జీఎన్ రావు కమిటీ, కేబినెట్ సబ్ కమిటీ... ఇలా ఎన్ని విన్యాసాలు చేయాలో అన్ని విన్యాసాల ద్వారా విధ్వంసం చేశారని ఆరోపించారు. రాజధాని ప్రాంతంలో ఎన్నో వెసులుబాట్లు నిలిపివేశారన్నారు. సింగపూర్ కన్సార్టియం వన్ అఫ్ ది బెస్ట్ అని... కానీ దానిపై ఆరోపణలు చేసి తప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాజధానిని మారుస్తామని చెప్పిన వారు చరిత్రలో లేరన్నారు. కానీ ఇలాంటి తిక్కవారి వద్ద కూడా రాష్ట్రాన్ని, రాజధానిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తామన్నారు. అసలు ఏపీ, రాజధాని ఓ కేస్ స్టడీ అన్నారు. హ్యాపీ నెస్ట్ రూ.720 కోట్ల ప్రాజెక్ట్ అని... దీని ద్వారా ఆరోజు రూ.57 కోట్లు లాభం వచ్చి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ కాస్ట్ పెరగడంతో పాటు రూ.165 కోట్లు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి కానీ భవనాల నిర్మాణాల ఖర్చు పెరిగిందన్నారు. నాలెడ్జ్ ఎకానమీలోనే లక్షలాది ఉద్యోగాలు వచ్చాయని... అమరావతి అభివృద్ధి అయి ఉంటే ఎంతోమందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కేవన్నారు. తాను ముందుచూపుతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానన్నారు. ఈ నగరం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. కానీ ఏపీలో ఈ అయిదేళ్ల పాలన కారణంగా వెల్త్ క్రియేషన్ తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2019లో జడ్జిల క్వార్టర్లు, ఐఏఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీల క్వార్టర్లు ఎలా ఉన్నాయో... ఇప్పుడు ఎలా ఉన్నాయో చూపించారు. 29 వేల మంది రైతులు రాజధాని కోసం 34 వేలకు పైగా ఎకరాల భూమిని ఇచ్చారన్నారు. రైతులు ఇచ్చిన భూమికి తాము ప్రతి సంవత్సరం పరిహారం ఇచ్చామన్నారు. దేశంలో ఏ నగరానికి లేని సౌకర్యాలు అమరావతికి ఉన్నాయన్నారు. మనకు కృష్ణా, గోదావరి రివర్ ఫ్రంట్ ఉందని... ఇన్ని వేల కిలో మీటర్ల రివర్ ఫ్రంట్ ఎక్కడా లేదన్నారు. రెండు నదుల అనుసంధానంతో ఎప్పుడూ ఫ్రెష్ వాటర్ అందుబాటులో ఉంటుందన్నారు.

తాను 2004లో కంటిన్యూ అయి ఉంటే...

తాను హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానన్నారు. 2004లో తానే కంటిన్యూ అయి ఉంటే హైదరాబాద్ వేరే లెవల్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధికి పదేళ్లు పట్టిందన్నారు. అమరావతికీ అదే వర్తిస్తుందన్నారు. తాను కంటిన్యూ అయి ఉంటే వేరేలా ఉండేదన్నారు. అయినప్పటికీ తాను పాజిటివ్‌గా ఆలోచిస్తానని... ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే ప్రారంభిస్తానన్నారు. వెనక్కి పోయే ప్రసక్తి లేదన్నారు. అభివృద్ధి కోసం ఎవరు సలహా ఇచ్చినా స్వీకరిస్తానన్నారు.

# హై లెవెల్ కమిటీలో చర్చిస్తాం

అమరావతి : వైసీపీ పాలనలో గ్రామాల నుంచి నిధులు మళ్లింపు తప్పితే ఇచ్చింది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా అధికారులతో వివిధ శాఖలపై సమీక్షలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేశారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు సమీక్షలకు హాజరయ్యారు. సుమారు నాలుగు గంటలపాటు పవన్ కళ్యాణ్ తన పరిధిలోని శాఖలపై విడివిడిగా సమీక్షించారు. సమీక్ష అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పంచాయతీలకు నిధులు అందకపోతే పనులు చేసేందుకు అవకాశం ఉండదు. కొన్ని పంచాయతీలు కార్యాలయ నిర్వహణ కూడా భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించాలి. అలాగే వివిధ శాఖలువారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు పంచాయతీలను అభివృద్ధి పథంలో నడుపుతాయి. గత వైసీపీ పాలనలో పంచాయతీలకు ఏ వైపు నుంచి నిధులు రాలేదు. ఫలితంగా గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయింది. కనీసం ప్రజల నుంచి ఎన్నికయిన వారికి అధికారాలను దూరం చేశారు.కాకినాడ జిల్లా అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడిన ఆయన గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయి. పంచాయతీలకు రావాల్సిన నిధులు వాటికి సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం ఇవ్వలేదు. గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారు. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింద'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను కూడా గత అయిదేళ్లుగా ఇవ్వలేదని చెప్పారు. ఇసుక సీనరేజీ, గనుల సీనరేజీ, రిజిస్ట్రేషన్ వాటాలు, లేబర్ పన్నుల వాటా అలాగే ఇతర శాఖల నుంచి కూడా పంచాయతీలకు చట్టపరంగా రావాల్సిన ఏ నిధులు గత పాలనలో అందలేదన్నారు. పంచాయతీ రాజ్ సమీక్షలు చేస్తున్నప్పుడు అధికారులు చెబుతున్న మాటలు వింటే పాలనపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం చూసి వేదన కలుగుతుందన్నారు. దీనిపై క్యాబినెట్ హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి, పంచాయతీలకు రావల్సిన నిధులపై దృష్టి పెడతామన్నారు.

ఒక్క తూర్పు గోదావరి నుంచే ఇసుకపై ఏటా రూ. వెయ్యి కోట్ల ఆదాయం : గోదావరి తీర ప్రాంతం ఎక్కువగా ఉంటే తూర్పు గోదావరి జిల్లాలో ఒక్క ఇసుక అమ్మకం ద్వారానే ఏటా రూ.వెయ్యి కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వస్తోంది. దీనిలో పంచాయతీలకు ఇసుక సీనరేజ్ వాటా ఇవ్వాలి. అది ఎక్కడా దక్కలేదు. రాష్ట్రంలో ఏ పంచాయతీకి కూడా రావాల్సిన వాటాలు అందలేదు. దీంతో మొత్తం వ్యవస్థ నాశనం అయ్యే పరిస్థితి వచ్చింది. అధికారులను దీనిపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయమని ఇప్పటికే ఆదేశించాను. పంచాయతీలకు ఏ శాఖ నుంచి ఏ తరహా వాటాలు అందాల్సి ఉంటుంది. వాటి వసూలు పక్కాగా జరగడానికి ఏం చేయాలి అన్న విషయాలపై నివేదిక ఇవ్వాలని కోరారు. మొదట పంచాయతీ వ్యవస్థ బలోపేతం చేయాలి. ఆర్థికంగానూ ముందుకు తీసుకెళ్లాలి. పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి అవసరం. అప్పుడే గ్రామాల్లో అనుకున్న పనులు జరుగుతాయి. దీని కోసం కూటమి ప్రభుత్వం దృష్టి పెడుతుంది. పంచాయతీలకు న్యాయబద్ధంగా అందాల్సిన నిధులు, వాటాలు తీసుకువచ్చేలా చూస్తాం. వైసీపీ హయాంలో గ్రామాల నుంచి సహజ సంపదలు దోచుకున్నారు తప్పితే పంచాయతీలకు రూపాయి విదల్చలేదు.

జల్ జీవన్ మిషన్ నిధులతో అన్ని గ్రామాలకూ రక్షిత మంచి నీరు : గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే జల్ జీవన్ మిషన్ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు. ఫలితంగా నిధులు ఆగిపోయాయి. జల్ జీవన్ మిషన్ నిధులతో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరం అయిన నిధులు ఉన్నాయి. నిధుల లభ్యత, మ్యాచింగ్ గ్రాంట్లకు ఎంత ఇవ్వాలి అనే విషయాలపై చర్చిస్తాం. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. దీనిపై ఓ ప్రణాళికతో ముందడుగు వేస్తాం. సమీక్షలు చేస్తున్నపుడు జల్ జీవన్ మిషన్ ను ఉపయోగించుకొని రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై మరింత దృష్టి పెడతాం.

హోప్ ఐల్యాండ్... ఏకో టూరిజం పార్కుగా అభివృద్ధి : కాకినాడకు తలమానికంగా ఉన్న హోప్ ఐల్యాండ్‌ను ఏకో టూరిజం పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఇక్కడ అరుదైన జంతుజాలం ఉంది. వాటికి హాని కలగకుండా హోప్ ఐల్యాండ్ ను అభివృద్ధి చేస్తాం. పర్యాటక శాఖ సహాయంతో హోప్ ఐ ల్యాండ్ అద్భుతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. అలాగే కోరింగ ఏకో పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తాం. కాకినాడ స్మార్ట్ సిటీకి సంబంధించిన నిధులు, అభివృద్ధి పనుల బాధ్యతను ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడతారు. కాకినాడను అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాం. స్మార్ట్ సిటీ నిధులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసి పనులు పూర్తయ్యేలా చూస్తాం.

ప్రపంచీకరణ కారణంగా వాతావరణంలో ఎప్పటికప్పుడు మార్పులు వస్తున్నాయి. వాతావరణంలో వచ్చే విపరీతమైన మార్పుల వల్ల ఏటా సముద్ర తీరం ముందుకు వస్తోంది. ఉప్పాడలో ఏటా 20 అడుగుల మేర సముద్రం ముందుకు రావడం వాతావరణంలో కలుగుతున్న మార్పులకు సంకేతం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల కాలుష్యంపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించాం. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా చూడాలి. పరిశ్రమలు, కాలుష్యాన్ని తగ్గించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి తగు విధమైన సూచనలు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాలలో కాలుష్యం అధికంగా ఉందని ప్రాథమిక నివేదిక వచ్చింది. పర్యావరణ శాఖపై పూర్తి స్థాయి దృష్టి సారిస్తాం. కాలుష్యం తగ్గించే పరిశ్రమలను ప్రోత్సహిస్తాం.

మడ అడవులను నాశనం చేసి ఇళ్ల పట్టాలు ఇచ్చారు : సముద్ర తీరాన్ని రక్షించే మడ అడవులు రక్షించుకోవడం అందరి బాధ్యత. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మడ అడవుల్ని నరికేసి అక్కడ ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అలాగే హానికారకమైన మలేషియన్ బ్రీడ్ రకం కోనో కార్పస్ రకం మొక్కలను పచ్చదనం కోసం పెంచారు. వాటి తొలగింపుపై దృష్టి పెట్టి విడతలవారీగా తొలగిస్తాం. కాలుష్య నిబంధనలు లోబడి పరిశ్రమలు ఎలా పని చేయాలి? దానిలో ఎలా భాగస్వాముల్ని చేయాలనే దానిపై దృష్టి పెడతాం. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో, అటవీ శాఖలో చాలా ఖాళీలు ఉన్నాయి. దీనిపై దృష్టిపెడతాం. ఎవరికీ అధిక పనిభారం ఉండకూడదన్నది నా అభిమతం. అయితే నిధులు, ఉద్యోగాల భర్తీని అనుసరించి వాటిని భర్తీ చేయడానికి ప్రయత్నిస్తాం. ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో పిల్లలకు భవిష్యత్తు ఇన్నోవేషన్స్ గురించి ప్రత్యేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పాం. భావి శాస్త్ర వేత్తలను తయారు చేయాల్సిన అవసరం ఉంది. రాజమండ్రిలో ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నాం.అలాగే కోతకు గురయిన ఉప్పాడ తీర ప్రాంతం పరిశీలనకు రేపు వెళ్తాను. దీని కోసం ప్రత్యేకంగా నిపుణుల బృందం కూడా రానుంది. చెన్నై నుంచి ప్రత్యేక నిపుణులు రానున్నారు.

ప్రభుత్వం తలచుకుంటే ఆడపిల్లల అదృశ్యాన్ని అరికట్టవచ్చు : గత ప్రభుత్వంలో 30 వేల మంది ఆడపడుచులు అదృశ్యం అయ్యారని నేను చెప్పినా అప్పటి ప్రభుత్వం కనీసం సమీక్ష కూడా చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీమవరానికి చెందిన ఓ తల్లిదండ్రులు తమ బిడ్డ మైనర్ అని.. ప్రేమ పేరిట తీసుకువెళ్లిపోయారని పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదని నా దృష్టికి తీసుకొచ్చారు. ఆ విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే విజయవాడ కమిషనర్, మాచవరం సీఐలతో మాట్లాడితే 72 గంటల్లోపే బాలిక ఎక్కడ ఉందో కనిపెట్టి తీసుకువస్తున్నారు. దీనికి పోలీసు శాఖకు అభినందనలు. ఓ తల్లి వేదనను.. గుండెతో వింటే తప్పనిసరిగా పరిష్కారం దొరుకుతుంది. ఇది గత ప్రభుత్వానికి లేదు. కనీసం ఆడబిడ్డలు అదృశ్యమయ్యారని చెబితే ఓ ప్రెస్ మీట్ కూడా పెట్టలేదు. రాష్ట్రంలో అదృశ్యం అవుతున్న ఆడబిడ్డల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. దీనిని కేబినెట్ లో పెడతాం. ఒక ఆడబిడ్డ అదృశ్యం అయితే వెంటనే తల్లిదండ్రులు స్పందించాలి. 24 గంటలు దాటితే పట్టుకోవడం కష్టం. 48 గంటలు దాటితో ఆశలు వదులుకోవాలని పోలీసులే చెబుతున్నారు. కాబట్టి అదృశ్యం అయిన వెంటనే స్పందించేలా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా ఆలోచన చేస్తాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు బలంగా ఉంటే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులు వస్తే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది. కేంద్రం వద్ద పలు శాఖలకు సంబంధించి అద్భుతమైన పథకాలు ఉన్నాయి. ప్రసాద్ స్కీం సహాయంతో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయొచ్చు. రాష్ట్రంలో అగ్రికల్చర్ టూరిజం అభివృద్ధి చేసేందుకు కూడా అవకాశాలు ఉన్నాయి. దీనిని కూడా మేము పరిశీలిస్తాం" అని అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు,పంతం నానాజీ,వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జిల్లాల పర్యటన



త్వరలో జిల్లాల పర్యటన

అన్ని విభాగాలను కలెక్టర్లు సందర్శించాలి..'అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో 29 ప్రభుత్వ శాఖలు, విభాగాల కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

శాఖల పనితీరుపై పట్టు సాధించాలి

'ఐఏఎస్ అధికారులందరూ సచివాలయం నుంచి క్షేత్ర స్థాయి వరకు విధిగా తమ పరిధిలోని శాఖలు, విభాగాల పనితీరుపై పట్టు సాధించాలి. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలి. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలి..'అని ముఖ్యమంత్రి కోరారు.

అవసరమైతే ప్రక్షాళన చేయండి

'మీ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేపట్టాలి. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు పలువురు ముఖ్యమంత్రులతో పని చేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారు. వీరు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి తమ పనితీరును చాటుకోవాలి. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలనే సంకల్పంతో విధులు నిర్వహించాలి. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా పాలనను అందించేందుకు బాధ్యతగా పని చేయాలి. అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో ప్రభుత్వానికి సంబంధం లేదు. అధికారులపై రాగద్వేషాలేమీ లేవు. కేవలం పని తీరు ఆధారంగానే అధికారులకు తదుపరి ఉన్నత అవకాశాలుంటాయి. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకాలుంటాయి. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు. ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలి..'అని సీఎం స్పష్టం చేశారు.

త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళతానని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని అన్నారు. ప్రజలను స్వయంగా కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని చెప్పారు. ఈ మేరకు షెడ్యూలు త్వరలో విడుదల చేస్తామన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం నిజంగా పోరాడగలరా.?



విజయవాడ :2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్

కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సీపీ) వాగ్దానాలు,అంచనాల పర్వం కొనసాగిస్తూ అధికారంలోకి వచ్చింది.2019 ఎన్నికలకు ముందు, ఆంధ్రప్రదేశ్‌కు "ప్రత్యేక హోదా" డిమాండ్‌తో వైఎస్‌ఆర్‌సిపి ఎంపీలు ధైర్యంగా పార్లమెంటుకు రాజీనామా చేశారు. కేంద్ర ప్రభుత్వంతో బేరసారాలు సాగించేలా తనకు చెప్పుకోదగ్గ సంఖ్యలో ఎంపీ సీట్లు ఇవ్వాలని జగన్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 25 ఎంపీ సీట్లకు గాను 22 ఎంపీ స్థానాలు గెలుచుకున్నప్పటికీ జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రత్యేక హోదా కోసం పోరాటం సాగించలేదన్నారు. అయితే ఇటీవలి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 25 ఎంపీ సీట్లకు గాను కేవలం 4 సీట్లు మాత్రమే దక్కించుకున్న ఘోర ఫలితం తర్వాత జగన్ మరోసారి ప్రత్యేక హోదాపై దృష్టి సారించారు. అయితే ఏపీకి ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్ నిజంగా పోరాడగలరా?ప్రత్యేక హోదా అనేది భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వర్గం,వివిధ అంశాలలో వారికి ప్రాధాన్యతనిస్తుంది. ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలు తమ అభివృద్ధి ,ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని పొందుతాయి. ఈ ప్రయోజనాలలో కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్ర సహాయంలో అధిక వాటా, పరిశ్రమలకు గణనీయమైన పన్ను మినహాయింపులు,మౌలిక సదుపాయాలు,పెట్టుబడులను పెంచడానికి వివిధ రంగాలలో రాయితీలు ఉన్నాయి.2014లో ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారు. విభజన వల్ల ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఈ హామీ ఉద్దేశించబడింది, కొత్త రాష్ట్రమైన తెలంగాణ, హైదరాబాద్‌తో సహా గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చే వనరులలో ప్రధాన భాగాన్ని తీసుకుంటుంది.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు వైఎస్సార్‌సీపీకి కొత్త అవకాశాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సొంతంగా 272 మంది ఎంపీలను దక్కించుకోలేక, సంకీర్ణ భాగస్వామ్య పక్షాలపై ఆధారపడడంతో ప్రాంతీయ డిమాండ్లు ఊపందుకుంటున్నాయి.తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని ఇప్పటికే బీహార్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.ఈ అంశాన్ని మళ్లీ లేవనెత్తడానికి, తెలుగుదేశం పార్టీ (టిడిపి),దాని అధినేత చంద్రబాబు నాయుడును ఇబ్బంది పెట్టడానికి ఇదే సరైన తరుణంగా వైఎస్సార్‌సీపీ భావిస్తోంది. ప్రతిపక్షంగా, ఆంధ్రప్రదేశ్ ప్రజల పక్షాన వాదించడానికి, అధికార టిడిపి-జనసేన పార్టీ (జెఎస్‌పి)-బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి ఈ విషయంలో సవాలు చేసే హక్కు వైఎస్సార్‌సీపీకి ఉంది.వైఎస్ జగన్ ప్రత్యేక హోదా కోసం నిజంగా పోరాడతారా లేక ఆయన చేస్తున్న ప్రయత్నాలు కేవలం రాజకీయ వేషాలు మాత్రమేనా అన్నది ప్రశ్న. ఆయనపై ఉన్న అనేక అవినీతి కేసుల దృష్ట్యా, మోడీ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొనేందుకు ఆయన సిద్ధపడటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించడం కంటే టీడీపీని అణగదొక్కడంపైనే ఎక్కువ దృష్టి సారించిన జగన్ తన పోరాటాన్ని చంద్రబాబు నాయుడుతో రాజకీయ పోరుకు పరిమితం చేస్తారనే ఆందోళనలు ఉన్నాయి. ఈ విధానం ప్రజలకు తన వాగ్దానాన్ని నెరవేర్చడానికి చిత్తశుద్ధితో

# చినుకు పడితే చిత్తడే,అడుగు జారితే అంతే

### పశువుల దారిగా మారినా రామన్నగూడెం,రాంనగర్ ప్రధాన దారి.



ఏటూరునాగా(రామన్నగూడెం)/**జులై(3) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: ప్రభుత్వం మారిన, పాలన మారిన పల్లెటూర్ల అభివృద్ధి శూన్యం గ్రామాల్లో నెలకొన్న కనీస పనులు కూడా జరగని దౌర్భాగ్యం, కాలి నడకన నడిచే దారి బాట దారులకు తప్పని తిప్పలు, అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్తున్న ద్విచక్రవాహనాలు, చినుకు పడితే చిత్తడి అవుతున్న రామన్నగూడెం,రాంనగర్ ప్రధాన రహదారి గడిచిన మూడేళ్ళ క్రితం అప్పటి తెలంగాణ ప్రభుత్వం రాంనగర్ రామన్నగూడెం గ్రామాల మధ్య ఉన్న వాగు జీడీ వాగు వరద ఉధృతికి, గోదావరి వరద ప్రవాహానికి ఏటా అది వరకు ఉన్న బ్రిడ్జ్ మునిగి రెండు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగించేది ఇక్కడ బ్రిడ్జ్ నిర్మిస్తే ఈ సమస్యకు అంతం పడుతుందని ఓ కాంట్రాక్టు అప్పచెప్పగా రెండేళ్లలో పూర్తి చేశాడు,ఆ తర్వాత బ్రిడ్జ్ రెండు వైపులా రోడ్డు వరద ప్రవాహానికి కోతకు గురై కొట్టుకుపోయింది.అయితే కాంక్రీట్ వాల్ కట్టించి అప్రోచ్ వేస్తేనే నిలపడుతుందన్న



ఆలోచనతో మరో కాంట్రాక్టర్ కి రోడ్డుకు ఇరువైపులా అప్రోచ్ పనులతో పాటు ఎత్తైన మట్టి రోడ్డును వెయ్యలన్న టెండర్ అప్పచెప్పగా కొంతవరకు మాత్రమే మట్టి పోసి మిగితా పనిని వదిలేశాడు.దీనితో వర్షానికి మట్టి మొత్తం బురదగా మారి అడుగు వెయ్యాలంటేనే జారీ కింద పడి అవకాశం ఉంది.రెండు గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణించే ఈ దారి ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి లోతైన పంట పొలాల్లోకి పడి గాయాల పాలవుతున్నారు, రాంనగర్,లంబాడితండా నుండి వచ్చే స్కూల్ విద్యార్థులు నడిచిరవాలంటేనే నరకయాతన పడుతున్నారని రెండు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత రోడ్డు, నిర్మాణ అధికారులు స్పందించి మధ్యలో వదిలేసిన పనులు పూర్తి చెయ్యాలని కోరుతున్నారు.

## భద్రాద్రి కలక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి



టేకులపల్లి /**జులై(3) (గౌతమ్ న్యూస్):** ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో కెఓసి నందు ఉదయం షిఫ్ట్ లొ గేట్ మీటింగ్ నిర్వహించారు ఈ సమావేశంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ లొ ఉన్న బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా జూలై 5 నుండి12 వరకు దశలవారీగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు కేంద్ర ప్రభుత్వం 2015 ఎంఎండిఆర్ చట్టాన్ని మార్చి దేశంలో ఉన్న నూతన బొగ్గు గనులను ప్రభుత్వ రంగాలైన కోలిండియాకు సింగరేణి కి ఇవ్వకుండా ప్రైవేట్ పరంచేయాడాన్ని వ్యతిరేకంగా తమ పోరాటం ఉదృతం చేస్తూన్నామని ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు కలక్టరేట్ ముట్టడి మరియు 6 తెదినుండి12 వ తేదీ వరకు స్థానిక జిఎం కార్యాలయం ముందు రిలే నిరహర ధీక్షలను చేస్తున్నామని అందు కార్మికులు యునియన్ల కు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపు ఇచ్చారు ఈ సమావేశంలో తెలంగాణ టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ సహాయ కార్యదర్శి బానోత్ బాలాజీ, షెక్ సర్వర్, సామల శ్రీనివాస్, వేంకటనరస్య, ఆశోక్ ,ఇబ్రహీం, నవీన్ కుమార్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన


### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.

### గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.





ఏటూరునాగారం(ములుగు)/**జులై(3) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: ఏరియా ఆసుపత్రి కి వచ్చే గర్భిణీ స్త్రీల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆసుపత్రి లోని ఇన్ వార్డ్ పేషంట్ లకు , చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని , పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. బుదవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ములుగు జిల్లా కేంద్రం లోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టి హబ్ కేంద్రాన్ని , ఆసుపత్రి పరిసరాలను , సిబ్బంది రిజిస్టర్ ను , వంట గదిని , పేషంట్స్ వార్డ్ లను , శానిటేషన్ పనులను , చిన్న పిల్లల వార్డులను, క్షుణ్ణంగా పరిశీలించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకోసం కుర్చీలు అందుబాటులో ఉంచాలని , ఇన్ వార్డ్ పేషంట్ లకు చిన్నారులకు పౌష్టిక ఆహారం అధించాలని అధికారులను ఆదేశించారు .నవజాత శిశువుల కోసం ఇంక్యూబెటర్స్ అందుబాటులో ఉంచుకోవాలని , వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి , విధులలో , శానిటేషన్ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ , ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## విపత్తులపై అప్రమత్తంగా ఉండాలి




ఏటూరు నాగారం /**జులై(3) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: వర్షాకాలంలో వరదలు విపత్తులపై అప్రమత్తంగా ఉండి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఏటూర్ నాగారం. మండలకేంద్రంలో నీ రైతు వేదిక లో బుధవారం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ 10వ బెటాలియన్ వారి పరిధిలో డిగ్రీ కాలేజ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ. గురుకుల జూనియర్ కళాశాల గర్ల్స్ ఆర్టిఐ విద్యార్థులకు విపత్తుల సంభవించినప్పుడు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ ఇన్స్పెక్టర్ భూపేంద్ర కుమార్. ఎస్సై నరేందర్ సింగ్ 10వ బెటాలియన్ టీం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సింగ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భవద్గీత ఆధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ట్రైబల్ హెల్పర్ జూనియర్ కళాశాల గర్ల్స్ ప్రిన్సిపల్ వసంత, అరుణ హౌస్ మేడం స్వప్న, డిప్యూటీ తాసిల్దార్ ఆర్ రాజేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జి శంకర్, జూనియర్ అసిస్టెంట్ఠ నాగేశ్వరరావు, రికార్డు అసిస్టెంట్ గంగాధర్,ఈసం లక్ష్మి, మానస పాల్గొనడం జరిగింది.



# ప్రైవేట్ దోపిడి

**ప్రైవేట్ స్కూల్లో ఫీజులు, పుస్తకాల పేరుతో దోపిడీ. నోటీస్ బోర్డులో కనపడని ఫీజు వివరాలు. ప్రైవేట్ స్కూల్స్ లో కనబడని నియమ నిబంధనలు. ప్రైవేటు పాఠశాలల తీరు నియంత్రించే వాళ్ళు ఎవరు..?ఎక్కడ? స్కూల్ కు సంబంధించిన బుక్ స్టాల్ లో మాత్రమే తీసుకోవాలని తల్లిదండ్రులకు హెచ్చరిక.**







టేకులపల్లి /**జులై(3) (గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పుస్తకాలు,ఫీజులు, పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తోంది.వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఏజెన్సీ ప్రైవేట్ స్కూల్లో యజమాన్యం గిరిజనుల ప్రజలను అధిక ఫీజులతో నిలువు దోపిడీ చేస్తున్నారు అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే మోజులో నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు.విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు.పాఠశాలలో ఉన్న ఆట స్థలం కాని కనీస మౌలిక వసతులు గాని లేవు.విద్యాశాఖ అధికారులు ముడుపులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి.ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు,యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విదంగా దోపిడీ చేస్తున్నారు.ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ.4వేల నుంచి రూ.8వేలు వరకు పుస్తకాల కోసం వసూళ్లు చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

### ప్రైవేటు పాఠశాల నియంత్రించే వాళ్ళు ఎవరు..?ఎక్కడ

### ఫీజు నోటీసు బోర్డులో నమోదు చేయాలి

ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఫీజులు ఏ క్లాస్ కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి.కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫీజులు వసూలుతోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే ఉంటారా వేచి చూడాలి.

### ప్రైవేట్ స్కూల్స్ లో కనపడని నిబంధనలు.

ప్రైవేటు పాఠశాలలు కొన్ని నిబంధనల ప్రకారం నడవడం లేదు. రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు.చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు.ఉన్నా నామమాత్రమేనని పాఠశాలలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పిల్లల తల్లిదండ్రులని అడిగితే మా పిల్లలు స్కూల్లో చదువుతారు.కాబట్టి కానీ ఎవరి మీద కంప్లైంట్ ఇవ్వలేమని,మా పిల్లలు చదువులో స్కూల్లో ఇబ్బంది పడతారని భయపడి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేశాం

**జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి.**

**ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు.**

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.**

**జిల్లా లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**





ఏటూరునాగారం(ములుగు)/**జులై(3) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేశామని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు.



బుదవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, లతో పాల్గొన్నారు. జెడ్పీ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, విద్యుత్తు శాఖ, జిల్లా పంచాయతీ శాఖ లపై ప్రధానంగా చర్చించారు. సంబంధిత జిల్లా అధికారులు ఆయా శాఖలలో నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. వ్యవసాయ శాఖపై చర్చ లో జిల్లా కలెక్టర్ రైతు బంధు అమలుపై అభిప్రాయాలు రైతు బంధు లిమిట్ ఎంతవరకు పెట్టాలి, ఇన్ కం ట్యాక్స్ చెల్లించే రైతు ఇవ్వాలా , వద్ద, పంట పండించే కౌలు రైతు కు ఇవ్వాలా తదితర అభిప్రాయాలను తెలియ చేయాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ జిల్లా అధికారులు సమన్వయం తో పని చేస్తూ అభివృద్ధి తో ముందుకు పోవాలని అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినపట్టికి వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతం కారణంగా పనులు ఆలస్యం ఔతున్నాయని వాటి పై కూడా అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్ధంగా కృషి చేశామని, దీనికి అధికారులు సంపూర్ణంగా సహకారం అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలను అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీల దృష్టికి తీసుకుని వచ్చిన జిల్లా ప్రజా పరిషత్ సభ్యులకు, ఎంపీపీ అధ్యక్షులకు జెడ్పీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజక వర్గం శాసన సభ సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం రెండు మండలాలు భద్రాచలం నియోజకవర్గం లో ఉన్నాయని వాటిని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది పేర్కొన్నారు. ములుగు జిల్లా పరంగా ఐనా , నియోజక వర్గంలో పరంగా ఐనా రెండు మండలాలు ఈ మధ్య కాలం లోనే అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. రైతు బంధు అమలు చేయడం లో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుందని ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను తెలియపరచాలని సూచించారు. రైతులందరికీ ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా ఒక నిర్ణీత ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులకు అందించే విందంగా ఆలోచిస్తుందని ఈ నేపద్యం లోనే ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యం తోనే ముందుకు ప్రభుత్వం పోతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జీవనోపాధి కోసం గిరిజన రైతులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్ట ఉన్నా వ్యవసాయ పొలాలకు బోర్ వెల్స్ వేయడం త్వరలోనే జరుగుతుందని తెలిపారు.జిల్లా లోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో , సి హెచ్ సి ఆరోగ్య కేంద్రం లో , ఏరియా ఆసుపత్రి లో ఎలాంటి సమస్యలు ఉన్నాయి ఎలాంటి సదుపాయాలు కల్పించాలనే అంశాలపై పూర్తి వివరాలు తీసుకొని వాటిలో కొన్ని తక్షణమే పరిష్కరిస్తామని, మరి కొన్ని పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బడే నాగాజ్యోతి, భద్రాచలం శాసనసభ్యులకు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో, ఎం పి పి లకు సన్మానించారు. ఈ జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ సీఈవో శ్రీనివాస్ కుమార్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్

### అర్ధరాత్రి జడివానలో తడుస్తూ భారీ వృక్షాన్ని తోలగించి

### ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎస్సై తాజుద్దీన్.



ఏటూరునాగారం(చిన్నబోయినపల్లి)/**జులై(3) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హన్మకొండ,ఏటూరునాగారం జాతీయ రహదారి మీద చిన్న బోయినపల్లి సమీపాన గాలి వానకు విరిగిపడిన భారీ వృక్షం ,భారీగా ట్రాఫిక్ జామ్ అయిన విషయాన్ని తెలుసుకున్న ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని వృక్షాన్ని తొలగించారు రోడ్డుపై భారీగా నిలిచిన వాహనాల రద్దీని క్లియర్ చేసి రాకపోకలను సాగించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ రోడ్డుపై పడిన భారీ వృక్షమును గంటల తరబడి శ్రమించి తొలగించిన ఎస్సై తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయం అని ప్రయాణికులు కొనియాడారు.

## జులై 4వ తేదీ విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి

### NSUI,AISF,SFI,PDSU వామపక్ష అనుబంధ విద్యార్థుల సంఘాలు



మెట్టుపల్లి/**జులై(3) (గౌతమ్ న్యూస్):** బుధవారం రోజునా మేట్పల్లి కేంద్రంలో స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో NSUI, నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్ పిలుపుమేరకు ఇటీవల కాలంలో నీట్ పరీక్షలలో జరిగిన అవకాతవకాల నిరసిస్తూ దేశవ్యాప్త కేజీ టు పీజీ ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బందుకు రేపు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ బందు జయప్రదం చేయాలని వివిధ ప్రభుత్వ కార్పోరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు మరియు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు విద్యార్థులకు మేధావులు బందులో పాల్గొని బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యకులు షేర్ భరత్ , అక్షయ్ , కమలాకర్ పలుగొన్నారు.

# 6న టిపిటిఎఫ్ చలో హైదరాబాద్

## టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్



టేకులపల్లి/జులై(3) (గౌతమ్ న్యూస్): గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని,పండిట్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని,టిడబ్ల్యూపిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని,జీవో 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని,సూపర్ న్యూమరరీ పోస్టులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ పోస్టులు మంజూరు అయ్యేవరకు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో సర్దుబాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా ఈనెల 6న కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం హైదరాబాద్ ముందు జరిగే మూడోదశ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు.ఈ సందర్భంగా కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత 13 సంవత్సరాలుగా ఒకే పాఠశాలలో పనిచేస్తూ,ఆరు సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ను వెంటనే విడుదల చేసి నిర్వహించాలని, ప్రభుత్వ,లోకల్ బాడీ పాఠశాలల్లో పండిట్,పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేసి ప్రమోషన్లు ఇచ్చిన మాదిరిగానే,గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో కూడా ఈ పోస్టులను అప్గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని,11 సంవత్సరాల క్రితం హాస్టళ్లను కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి నేటి వరకు రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయకపోవడంతో ఆ పాఠశాలు కేవలం సిఆర్టిలతోనే నిర్వహించబడుతున్నాయని,వెంటనే కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని, జీవో 317 అలోకేషన్ లో అనేకమంది ఉపాధ్యాయులు స్థానికతను కోల్పోయి,భార్యాభర్తలు చెరొక జిల్లాలో పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున,వారికి స్థానికత ఆధారంగా అలోకేట్ చేయాలని, జీవో 317 బాధిత స్పౌజ్ ఉపాధ్యాయులు ఒకే జిల్లాలో పనిచేసేటట్టు బదిలీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. పై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 6న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం హైదరాబాద్ ముందు నిర్వహించబోయే నిరసన ప్రదర్శనకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తరలిరావాలని,సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ని విడుదల చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల కార్యదర్శి బి.శ్రీనివాస్,జిల్లా కౌన్సిలర్ ఈ.ముత్తయ్య సీనియర్ కార్యకర్తలు టి.శ్రీనివాసరావు, సిహెచ్.జానకి,సిహెచ్.వీరన్న, బి.బాలరాజు,బి.వీరయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ /జులై(3) (గౌతమ్ న్యూస్): కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు అధిరోహిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం నందిగామ ఓసి క్లబ్ లో జరిగిన నందిగామ, తిరువూరు డివిజన్ స్థాయి అన్ ఎయిడెడ్ ప్రైవేట్ యాజమాన్యముల ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కొత్త ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసిందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఫలితాలు సాధించాలని సూచించారు. త్వరలో మారోసారి విద్యాశాఖ అధికారులు, పాఠశాలల కరస్పాండెంట్లతో కలిసి కూలంకషంగా సమీక్షిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ తిరువూరు డివిజన్లకు సంబంధించిన ఎంఈఓ లు మరియు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యం తో విద్యను అభ్యసించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.



ఏటూరునాగారం(వెంకటాపూర్)/జులై(3) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: విద్యార్థులు ఉన్నత లక్ష్యం తో విద్యను అభ్యసించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీజ వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీజ విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యను అభ్యసించడంలో మెలుకువ లు నేర్చుకోవాలని జీవిత ఆశయం కోసం సమయాన్ని వృధా చేయకుండాచదువుకోవాలని ,ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును మాత్రం పక్కనపెట్టకూడదని , విద్యార్థులు బట్టి బట్టే విధానాన్ని కాకుండా విషయాన్ని అర్థం చేసుకుంటూ చదుకోవాలని , టీచర్స్ కూడా విద్యార్థులకు అదే విధంగా విద్యను బోధించాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్నా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధ్యాయ బృందం సమయపాలన పాటించాలని విద్యార్థుల పట్ల , విద్య భోధన , విద్యార్థులకు అందించే ఆహారం విషయం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# పిఎసిఎస్ కార్యాలయంలో రైతు బంధు పథకం పై రైతుల సలహాలు సూచనల

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం.. ఎమ్మెల్యే కోరం, కనకయ్య మానుకోట జిల్లా చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి




బయ్యారం/జులై(3) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారంః గత తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు పథకం అమలుపై మండల సొసైటీ రైతులను జనరల్ బాడీ సమావేశమును సొసైటీ అధ్యక్షుడు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు హాజరైనారు. ఈ కార్యక్రమంలో సొసైటీ రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు రైతులు మాట్లాడుతూ సన్న కారు , మద్యతరగతి రైతులు ఎక్కువమంది రైతులు 5 ఎకరాల వరకు ఇవ్వాలని కొద్దిమంది రైతులు మాత్రమే 10 ఎకరాల లోపు ఇవ్వాలని అన్నారు వ్యవసాయం సాగు చేసే రైతులకు రైతుబంధు ఇవ్వాలని రైతులను గుర్తించి రైతుబంధు ఇవ్వాలని సూచించారు బయ్యారం మండలం లో గిరిజనేతర రైతులు 50 సంవత్సరాల నుండి తమ సొంత భూములను సాగు చేసుకుంటున్నా పట్టాలకు నోచుకోలేదని వారికి పట్టాలు ఇవ్వాలని ,సొసైటీలో గతంలో లోన్ తీసుకున్న వారు మండల తాహాశీల్దార్ అనుమతితో సాగు రైతులకు రుణమాఫీ వర్తింపచేయాలని సలహాలు సూచనలు చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మీరిచ్చే సలహాలు సూచనలు ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు.గిరిజన, గిరిజనేతర రైతులకు కూడా పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు రైతుబంధు పథకంపై తన మనసులో మాటను 10 ఎకరాల్లోపు రైతులకు రైతుబంధు పథకం వర్తింపచేస్థే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు ఇచ్చే సూచనలు ,సలహాలు ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుక వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జగ్గుతండా గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం చేశారు .బాలుర హైస్కూల్ లో వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించి అక్కడ వార్డులో ఉన్న రోగులతో వైద్యం ఎలా అంతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధికారి వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు ,సోసైటి డైరెక్టర్ లు బాస్కర్ ,వేల్పుల శ్రీను ,బండారు మల్లయ్య తిరుమల ప్రభాకర్ రెడ్డి జూలకంటి సీతారామరెడ్డి, చెరుకుపల్లి నాగమణి గాడుదుల కేత మల్లు, వేల్పుల శ్రీనివాస్ ,ఎంపిటీసీలు తిరుమల శైలజ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి ,నాయకులు గూగులోత్ కిషన్ నాయక్ కంబాల ముసలయ్య,వెంకటపతి భూక్య ప్రవీణ్ నాయక్ నాయిని శ్రీనివాస్ రెడ్డి పోలేబోయిన వెంకటేశ్వర్లు రాస మల్ల నాగేశ్వరరావు వీరబోయిన సంపతి పగడాల శ్రీనివాసరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.





## చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలోని జనసైనకులు కృష్ణం శెట్టి గోపి తండ్రి కృష్ణంశెట్టి వెంకయ్య

### భౌతిక్కాయనికి నివాళులర్పించారు నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి





నందిగామ /జులై(3) (గౌతమ్ న్యూస్): నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలోని జనసైనకులు కృష్ణం శెట్టి గోపి తండ్రి కృష్ణంశెట్టి వెంకయ్య మరణించారన్న వార్త తెలియగానే ఆయన అంత్యక్రియల్లో పాల్గొని వెంకయ్య భౌతిక్కాయనికి నివాళులర్పించారు. తరువాత వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త లిశ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి చింతలపాడు జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక ఉద్యమ నాయకుడు, పోరు బిడ్డ బరిగెల సాయిలు 71 వ జయంతి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(3) (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కు చెందిన బరిగెల సాయిలు 71వ జయంతి ఉత్సవాలు సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్లో ఘనంగా జరిగినది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కేక్ కట్ చేసి మాట్లాడుతూ బరిగెల సాయిలు 1953, జూలై 03న, పోరాటాల గడ్డ పంజాబ్ గడ్డ లో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ 1970 సంవత్సరం నుండి విద్యార్థి దశ నుండే విప్లవ భావాలతో అనేక పోరాటాలు చేస్తూ, 1972 సంవత్సరంలో సింగరేణి కాలరీస్ లో విధుల్లో చేరి (ఎ ఐ టి యూ సి ) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్లో పనిచేస్తూ, భారత కమ్యూనిస్టు పార్టీకి ఏనలేని సేవలు అందిస్తూ అటు కార్మికులకు ఇటు పార్టీ సభ్యులకు అన్యాయం వచ్చిందన్న అంటే నేనున్నానంటూ అనేక పోరాటాలు చేసి, 1980 సంవత్సరం నుంచి 1990 సంవత్సరం వరకు సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ మరియు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శిగా ప్రారంభించి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎదిగి అనేకమంది కార్మికులకు హక్కులతో పాటు ఉపాధి కల్పించడంలో ఆయన ఎంతో కృషి 2000 సంవత్సరంలో కొత్తగూడెంలో జరిగిన మొట్టమొదటి మున్సిపల్ ఎన్నికలలో రామవరం పట్టణంలోని పంజాబ్ గడ్డలో సిపిఐ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిచి కొత్తగూడెం పట్టణానికి మొట్టమొదటి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికై కొత్తగూడెం పట్టణ అభివృద్ధి తో పాటు రామవరం పట్టణ అభివృద్ధికి అనేక పోరాటాలు చేసి ,నిధులు సాధించి అభివృద్ధి చేసి పార్టీలకతీతంగా అందరి మన్ననలు పొందిన ఏకైకఅవార్డు వ్యక్తి బరిగెల సాయిలు అని ఈ సందర్భంగా కూనంనేని అన్నారు. ఈ కార్యక్రమంలో బరిగెల కుటుంబ సభ్యులు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బరిగెల సంపూర్ణ, కుమారులు బరిగెల ప్రవీణ్ కుమార్, బరిగెల భూపేష్ కుమార్, కుమార్తె పద్మలత, శ్రీలత, హరీష్ కుమార్, సాయి లోకేష్ కుమార్ సాయి వర్ధిని, వేల్పుకొండ రామస్వామి, సిహెచ్ సారంగపాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, గనిగల వీరస్వామి, వాసిరెడ్డి మురళి, గెద్దాడ నగేష్, పేయ్యాల రంగారావు, నేరెళ్ల రమేష్, ఎస్.నాగేశ్వరరావు, పల్నాటి ప్రశాంత్, ఎర్రబెల్లి శంకర్, కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు, 2 ఇంక్లైన్ మాజీ సర్పంచ్ గూగులోత్ నగేష్ , మాజీ ఉప సర్పంచ్ సింగిరాల రమేష్ , మహిళా సమాఖ్య జిల్లా నాయకులు కర్షి రత్నకుమారి, షాహిన్,మద్దెల విజయలక్ష్మి, పొలమూరి విజయలక్ష్మి, భాగ్య, భోగి వెంకటరమణ, రమాదేవి, దాసరి సరోజ, యువజన సమైక్య జిల్లా దాట్ల శ్రావణ్, కొచ్చర్ల జోసఫ్, కొచ్చర్ల రాకేష్, ఎడ్ల రమేష్, అన్నవరం, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొయ్యాడ వెంకన్న,సామర్ల సమ్మయ్య, గంటాడి కోటేశ్వరరావు, మాటేటి గోపాల్, కూరగాయల శ్రీను,కాంపెల్లి దుర్గయ్య, ఇండిగపల్లి శంకర్, ఇల్లందుల దుర్గయ్య, కొత్తూరి రవి,ఇల్లందుల పోచయ్య, ప్రపంచ పర్యావరణ సంస్థ జిల్లా నాయకులు ముత్యాల కార్తీక్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభకు తరలి రండి



టేకులపల్లి /జులై(3) (గౌతమ్ న్యూస్): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమర వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 4న జరుపు సభను జయప్రదం చేయాలంటూ. టేకులపల్లి మండలం బద్దుతండ లో పోస్టర్స్ ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా న్యూడేమెక్రసి మండల కార్యదర్శి భూక్య. హర్జ్య పాల్గొని మాట్లాడుతూ నైజాం కాలంలోదేశముఖ్,భూస్వాములు, పటేల్, పట్వారిలు, జాగిర్దారుల నిరంకుషత్వ విధానాలను, నెట్టి చాకిరి ను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటాన్ని కొనసాగించరన్నారు. అనేకమంది ఈ పోరాటంలో అమరత్వం చెందారని, దీనిలో తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య నని కొనియాడారు.విస్నూరు రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ కడవెండి గ్రామంలో పేద ప్రజలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, అధిక వడ్డీలను వసూలు చేస్తూ,ప్రజలపై క్రూరంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ, ఆ గ్రామ ప్రజలు ఆంధ్ర మహాసభ నాయకత్వంలో పోరాడారని, ఆ పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ముందు భాగంలో ఉన్నాడని అన్నారు. ఆయన అమరత్వమే సాయుధ పోరాటానికి కీలకమైందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటమే నేటికీ స్ఫూర్తిదాయకంగా కొనసాగుతుందని ఆ మార్గంలోని అర్థవలస, అర్ధ భూస్వామ్య విధానం కు వ్యతిరేకంగా నూతన ప్రజాస్వామిక విప్లవం ను కొనసాగిస్తున్నామని అన్నారు. ఖమ్మంలో జూలై 4న జరిగే దొడ్డి.కొమురయ్య 78వ వర్ధంతి సభకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు సానుభూతి పర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుక్షులి సంఘం మండల కార్యదర్శి భూక్య. నర్సింగ్, కిర్య, అమర్ సింగ్, జబ్బార్ లాల్,మీట్య, సురేష్, సీతా, హరిసింగ్, పడిత్య, భీక్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్సై తాజుద్దీన్.



ఏటూరు నాగారం (చల్పాక)/జులై(3) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: మారుమూల ఏజెన్సీ అడవి గ్రామీణ ప్రాంతాలలో జీవనం సాగిస్తున్న గోత్తి కోయ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడపాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్,ఎస్సై ఎస్కే తాజుద్దీన్ అన్నారు. మండలంలోని పూల కొమ్మ గోత్తికోయగూడెం, చల్పక, అల్లవారి గణపురం గ్రామాన్ని బుధవారం, పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించారు. గోత్తి కోయిలను సమావేశపరిచి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి ప్రాంతాలలోని గ్రామాలు గూడాలకు వచ్చే అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు, కొత్త వ్యక్తులు వస్తే సమాచారం అందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని, అడవులను నాశనం చేయకూడదని, వన్యప్రాణులనువేటాడకూడదని, హెచ్చరించారు. వర్షాకాలంలో వరదలు సంభవిస్తే తగిన చర్యలు తీసుకోవాలని తగు జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. గూడెంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ పిల్లలను విద్యకు దూరంగా ఉంచకుండా పాఠశాలలలో చేర్పించాలని పిల్లలు చదువుకోవడం ద్వారా తమ చీకటి బ్రతుకులలో వెలుగు వస్తుందని అన్నారు. గూడెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి . గర్భిణీ స్త్రీలు బాలింతలు వృద్ధుల సమాచారాన్ని తెలుసుకున్నారు. వర్షాకాలంలో వాగులు పొంగినప్పుడు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అన్నారు. పోలీస్ శాఖ ఎప్పుడు ప్రజారక్షణ ధ్యేయంగా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని. అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో వైద్య ఆరోగ్య శిబిరం



టేకులపల్లి /జులై(3) (గౌతమ్ న్యూస్): టేకులపల్లి లో మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ చే పిల్లల్ని పరీక్షించి తగిన చికిత్సను అందించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు వైద్య పరమైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడం చిన్న వయసు నుంచి అలవర్చుకోవాలని మిగిలిపోయిన అన్నం ఆహార పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయడం ద్వారా ఈగలు పెరిగే అవకాశం ఉంది కాబట్టి వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయడం అలవర్చుకోవాలని ముఖ్యంగా ఆహారం తీసుకోవడానికి ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు అత్యంత పరిశుభ్రంగా కడుక్కోవాలని వదులుగా ఉన్న బట్టలు ధరించాలని తడిగా ఉన్న బట్టలు ధరించకూడదని క్లోరినేషన్ చేసిన నీటిని వాడుకోవడం ద్వారా చర్మవ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని ప్రభుత్వం వారు ఇచ్చే చక్కటి పోషకాహారాన్ని ఇష్టంగా బాగా నమిలి తిని రోగనిరోధక శక్తిని పెంచుకోవాలని ఆటలాడుకోవడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం పెంచుకోవచ్చని ఆటలాడుకునేటప్పుడు తగిన రక్షణ చర్యలు కూడా తీసుకోవాలని పిల్లలకు సూచించారు వంటశాలను దర్శించి వంట వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాపిడి రవీందర్, ఉపాధ్యాయులు, చైతన్య మాధురి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, స్టాఫ్ నర్స్ రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

## చందర్లపాడు మండలం తొర్లపాడు గ్రామంలోని జనసైనికుడు తోట భూసయ్య తల్లి తోట బల్లమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి






నందిగామ /జులై(3) (గౌతమ్ న్యూస్): నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం తొర్లపాడు గ్రామంలోని జనసైనికుడు తోట భూసయ్య తల్లి తోట బల్లమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి . తరువాత వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఎల్లప్పుడూ అండగా జనసేన పార్టీ ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తుర్లపాడు జనసేన నాయకులు జనసైనికులు పవన్ ఆర్మీ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి హనుమాన్లను పరామర్శించిన.కొమిరెడ్డి కరంచంద్... కొమిరెడ్డి విజయ్ ఆజాద్.



మెట్టుపల్లి/జులై(3) (గౌతమ్ న్యూస్): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడు బొమ్మల మేడిపల్లి గ్రామానికి చెందిన అంబటి హనుమాన్లను ఆయన నివాసంలో కలిసి పరామర్శిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ వారి వెంట పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సురభి అశోక్, ఎండి రైసోద్దీన్, బోయిని హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు..

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన 8 మంది మోడల్‌స్కూల్ విద్యార్థులు....!!



మహబూబాబాద్ బ్యూరో /జులై(3) (గౌతమ్ న్యూస్): స్థానిక జిల్లా కేంద్రంలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి





పూర్తి చేసి అత్యున్నత గ్రేడ్ సాధించిన కే. శ్రేయ, వి. లక్ష్మి, సిహెచ్. కౌశిక్, పి. శివ నాగరాజు, ఎండి. షాదాబ్, పి. కీర్తన, సిహెచ్. కృష్ణ కౌశిక్, ఏ. రామ్ దీక్షిత్ లు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ డి. అమరావతి పేర్కొన్నారు. రెండో జాబితా ద్వారా మరికొందరు విద్యార్థులు ఎంపిక అవుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఒకే పాఠశాల కు చెందిన 8 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఐ నిరంజన్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు



మెట్టుపల్లి/జులై(3) (గౌతమ్ న్యూస్): మండలం లో సర్కిల్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నిరంజన్ రెడ్డి ని బుధవారం వారి కార్యాలయం లో మెట్ పల్లి మైనారిటీ నాయకులు వార్డ్ ఇంచార్జిలు సిఐ నిరంజన్ రెడ్డి ని శాలువా తో సన్మానించారు.మెట్ పల్లి లో బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు 7 వార్డ్ ఇంచార్జిలు అబ్దుల్ జకీర్, అబ్దుల్ కయ్యుమ్, నిసార్, కతుబుద్దీన్, అఫ్రోజ్, ఫరూక్ తదితరులు పాలుగొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ఎస్సి 2007-08 బ్యాచ్



మానుకోట జిల్లా /జులై(3) (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎస్ఎస్సి 2007-08 బ్యాచ్. ఇటీవలే కేసముద్రం మండలానికి చెందిన కొంగరి సునీల్ మరణించగా, వారి చిత్రపటానికి పూలమాలవేసి, సోదాసందర్భంలో ఉన్న వారి కుటుంబాన్ని పరామర్శించే, కన్నీటి హృదయాలతో నివాళులర్పిస్తూ, ఎస్ఎస్సి బ్యాచ్ 2007-08 సంబంధించిన మిత్రులందరూ వారికి తోచిన ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు జలంపల్లి సుధాకర్, గూగులోత్ శివ, బచ్చల భాస్కర్, తండా మహేష్, పానుగంటి విష్ణువర్ధన్, ఎనిగా శ్రీకాంత్, కొమ్ము భాస్కర్, కొండేటి కళాధర్, సింగంశెట్టి అనీల్, చీపురు ఏకాంబరం, మంద ప్రశాంత్, అంగోత్ శ్రీను, కొండ శ్రీకాంత్, తోటి స్నేహితులు ఉన్నారు.

# పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీసును ప్రారంభించిన

## ప్రభుత్వ సలహాదారుడు వేం.నరేందర్ రెడ్డి




మానుకోట జిల్లా /జులై(3) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో పుణ్యక్షేత్రాలైన వేములవాడ, భద్రాచలంలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను వేం.నరేందర్ రెడ్డి జెండా ఊపి రెండు బస్ సర్వీస్ లను ప్రారంభించారు. కేసముద్రం నుండి వేములవాడ వరకు వెళ్లే బస్ సర్వీసు ఉదయం 6 గంటలకు మహబూబాబాద్ నుండి



బయలుదేరును. తిరిగి సాయంత్రం 7 గంటల వరకు కేసముద్రం బస్టాండ్ నందు తిరిగి వచ్చును. కేసముద్రం నుండి భద్రాచలం వరకు వెళ్లే బస్ ఉదయం 08 గంటల 15 నిమిషాలకు హనుమకొండ నుంచి బయలుదేరి 9:40 నిమిషాలకు కేసముద్రం నుండి భద్రాచలం చేరే సమయం 01 గంట 30 నిమిషాలు అని డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. అనంతరం బస్సు సర్వీసు మొదలు పెట్టిన పిదప మొదటి రెండు టికెట్లు వేం. నరేందర్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కనుగోలు చేశారు, అదేవిధంగా టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి మొదటి మహిళా ఉచిత టికెట్టు ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ముఖ్య అతిగా పాల్గొన్న వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నా సొంత నియోజకవర్గ, మండల కేంద్రంలో బస్సు సర్వీసులు పున ప్రారంభం సందర్భంగా, నన్ను ఆహ్వానించిన శాసనసభ్యులు మురళి నాయక్ కి ధన్యవాదాలు. ప్రజల కోరిక మేరకు కేసముద్రం మండలాన్ని నాలుగు గ్రామాలను విలినం చేస్తూ మున్సిపాలిటీగా ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుంది. కేసముద్రం మండలానికి ప్రస్తుతం 25 కోట్ల నిధులుతో నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ మంజూరు చేస్తున్నాను. అర్పణపల్లి బ్రిడ్జి, గూడూరు మండల కేంద్రంలోని బ్రిడ్జి లకు అభివృద్ధి చేయాల్సి ఉంది. కేసముద్రం మండల కేంద్రానికి డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ లేదా ఐటిఐ కాలేజీ మంజూరు చేపిస్తాను. ఇంకా ముందు ముందు కేసముద్రం మండలంలో, నెల్లికుదురు, గూడూరు, మహబూబాబాద్ జిల్లా కేంద్రం, పరిసర ప్రాంతాలలో అభివృద్ధి ఇంకా మిగిలే ఉంది. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న శాసనసభ్యులు మురళి నాయక్ కి చెప్పి నా దృష్టికి తీసుకు వస్తే, ప్రభుత్వంతో మాట్లాడి త్వరగా పనులు జరిగే విధంగా నా వంతుగా సహకారం చేస్తాను. శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా, నియోజకవర్గం పై మీ ప్రేమాభిమానాలు ఇలాగే ఉండాలి, మానుకోట నియోజకవర్గంలో చాలా పనులు మధ్యలోనే ఆగి ఉన్నాయి వాటిని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పనులు చేసే విధంగా సహకరించండి. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి రెడ్డి, టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య ఏకలవ్య, డిప్యూటీ రీజినల్ మేనేజర్, కల్లుగీత కార్మిక



సంఘం నాయకులు, సమ్మె గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మహబూబాబాద్ జిల్లా డిపో మేనేజర్ శివప్రసాద్, సూపర్డెంట్ ఈ ఎస్ చారి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్, టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి, కట్ల పాపయ్య, కేతిరి ఉప్పలయ్య, రాయపురం సంపత్, మహేష్, ఆర్టీసీ సిబ్బంది, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కొల్చారం జెడ్పిటిసి, ఎంపీపీ ఎంపీటీసీలను ....

### శాలువాతో ఘనంగా సన్మానించిన.. తుంకులపల్లి సంతోష్ రావు...





మెదక్,/జులై(3) (గౌతమ్ న్యూస్): తమను ఎన్నుకున్న ప్రజల కోసం ప్రజా క్షేత్రంలో అహర్నిశలు పాటుపడి అన్ని విధాల ప్రజలకు అండగా నిలిచి అభివృద్దే ధ్యేయంగా గత ఐదు సంవత్సరాలుగా మీరు చేపట్టిన పదవులకు వన్నె తెచ్చి అనుక్షణం ప్రజా సేవకు పాటుపడి దిగ్విజయంగా తమ పదవి కాలాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కొల్చారం మండలం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి కొల్చారం మండలం జెడ్పిటిసి సభ్యురాలు మేఘమాల సంతోష్ కుమార్ , ఎంపీపీ మంజుల కాశీనాథ్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీ లను కో ఆప్షన్ సభ్యులను కొల్చారం మండలం కోనాపూర్ గ్రామం తరపున బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు, రంగంపేట సొసైటీ డైరెక్టర్ మోత్కు మల్లేశం లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు ఆదరోహించి ప్రజలకు మరింతగా సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిచి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం దక్కాలని ఆయన కొనియాడారు. కొల్చారం మండలం అభివృద్ధి కోసం సహకరించిన అధికారులకు, వివిధ గ్రామాల సర్పంచులకు, ప్రజలకు పార్టీ నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశాం..



నల్లబెల్లి /జులై(3) (గౌతమ్ న్యూస్): నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మరియు ఎంపీటీసీల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రజాసేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని నన్ను ఎంపీపీని చేసిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి టిఆర్ఎస్ మండల పార్టీ ఎంపిటిసి సభ్యులకు లెంకాలపల్లి ఎంపిటిసి పరిధి ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ ఐదేళ్ల కాలంలో అభివృద్ధిలో మాకు సహకరించిన జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నకు ప్రభుత్వ అధికారులకు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు టిఆర్ఎస్ ప్రభుత్వ పదవీకాలంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలు మరియు మండల అభివృద్ధిలో



భాగస్వామ్యం కావడం జీవితంలో మాకు మర్చిపోలేని సంతృప్తినిచ్చిందని పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజాసేవలో ఉంటామని వారు తెలిపారు . అనంతరం ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది , శాలువాలు మెమొంటోలతో పదవీకాలం ముగిసిన ఎంపిటిసి సభ్యులందరినీ సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ /జులై(3) (గౌతమ్ న్యూస్): శంషాబాద్ మండలం నర్కూడ గ్రామపంచాయతీ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, 30 లక్షల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు మరియు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్ మరియు 78 లక్షల నిధులతో నిర్మించిన ప్రతి అదనపు తరగతి గదులను ఈరోజు ఆయన ప్రారంభోత్సవం చేశారు, అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి తన్వి రాజుగారు నర్కుడ గ్రామంలో చాలా అభివృద్ధి పనులు చేసారని వారిని ప్రత్యేకంగా అభినందిచారు, సర్దార్ సర్వాయి పాపన్న గురించి మాట్లాడుతూ ఆయన తెలంగాణలో మొగులుల పాలన అంతం ముందుంచి బహుజన పాలనకు శ్రీకారం చుట్టారని మహారాష్ట్రలో శివాజీ ఎలా అయితే పోడు అన్నారు. ఆయన స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా రాటం చేసి రాష్ట్రాన్ని సుభిక్షం చేశారో, తెలంగాణలో సర్వాయి పాపన్న కూడా బహుజనల అధికారానికి పాటుపడ్డాతీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి తన్విరాజ్,ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ సతీష్,మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు...

## త్వరలో బైపాస్ రోడ్డు పనులు పునప్రారంభం

### జంటపట్టణాల ట్రాఫిక్ సమస్యకు త్వరలో శాశ్వత పరిస్కారం. అధికారులతో కలిసి రోడ్డు ప్రతిపాదిత ప్రాంతాలను సందర్శించిన. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(3) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : నిలిచిపోయిన పాల్వంచ-కొత్తగూడెం బైపాస్ రోడ్డు పనులను ప్రారంభించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని ప్యూన్ బస్తి, పాతకొత్తగూడెం శివారులోని ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణ ప్రాంతాలను రోడ్లు, భవనాలు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి బుధవారం కూనంనేని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంట పట్టణాల ట్రాఫిక్ సమస్యను గుర్తించి అప్పటి ప్రభుత్వంతో కోట్లాడి బైపాస్ రోడ్డును ప్రతిపాదించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, పనులు పూర్తవుతున్న తరుణంలో ఆతర్వాత అధికారం చేపట్టి పార్టీ, ప్రజా ప్రతినిధి మోకాలడ్డటంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు. నిలిచిపోయిన పనులు మళ్లి ప్రారంభించి వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చిరవ తీసుకుంటామన్నారు. బైపాస్ రోడ్డు పూర్తయితే ట్రాఫిక్ సమస్యకు పరిస్కారం లభిస్తుందని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు రోడ్డు నిర్మాణ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. కూనంనేని వెంట అధికారులతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్యా శ్రీను, కూనంనేని భరత్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున డిడిఆర్ఎఫ్ బృందం సిద్ధం

### ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి /జులై(3) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : వర్షాకాలంలో జిల్లాలోని నదులు,వాగులు,వంకలు పొంగి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు జిల్లా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున "డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్" సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు.వర్షాలు ఎక్కువగా పడినప్పుడు గోదావరి నది పరివాహక ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు జలమలయమై అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నట్లు సమాచారం అందితే వెంటనే డిడిఆర్ఎఫ్ బృందం అక్కడికి చేరుకుని ఆపదలో ఉన్న వారిని కాపాడే విధంగా ఈ డిడిఆర్ఎఫ్ బృందంలోని సభ్యులు పూర్తిస్థాయిలో శిక్షణ పొందారని తెలిపారు.ప్రజలకు ఎలాంటి విపత్కర పరిస్తితులు ఎదురైనా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందిస్తే వెంటనే డిడిఆర్ఎఫ్ బృందం అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.డిడిఆర్ఎఫ్ బృందానికి రెస్క్యూ సమయంలో కావలసిన అన్ని రకాల సామాగ్రిని అందజేయడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ డిడిఆర్ఎఫ్ బృందంలోని సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ ఐపిఎస్,ఆర్ఐ ఆపరేషన్స్ రవి,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సహంగా జిల్లా కిడ్స్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్

### జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే.మహీధర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(3) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో పాల్వంచ ,తెలంగాణ సోషల్ వెల్ఫేరె రెసిడెంటల్ స్కూలు గ్రౌండ్ లో జరగుతున్న జిల్లా కిడ్స్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ ను ప్రిన్సిపల్ డాక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథి గా విచేసి క్రిడాకారులను పరిచయం చేసుకున్నారు, ఈ సందర్భముగా అయన మాట్లడుతూ పిల్లలకు చిన్న వయసు నుండి క్రీడలపట్ల ఆసక్తి పెరగటానికి ఈ కిడ్స్ అథ్లెటిక్స్ పోటిలు ఉపయోగపడతాయని అన్నారు . జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఆరెం ప్రశాంత్ జండా ఊపి పరుగుపందెం ను ప్రారం భించారు .ఈ సందర్భముగా అయన మాట్లడుతూ జిల్లా నలుమూలల నుండి క్రిడాకారులు రావటాన్ని అభినందించారు , రానున్న రాష్ట్ర పోటిలలో పతకాలు గెలుపొంది బద్రాద్రి జిల్లా పేరును రాష్ట్ర స్థాయి లో నిలపాలని తెలిపారు .జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ అద్వర్యం లో జరిగిన ఈ పోటీలకు అథ్లెటిక్ కోచ్ లు జె.నాగరాజు ,డి .మల్లికార్జున రావు ,ప్రసాద ,ఓంకార్ ,కృష్ణ ,చిన్నారావు లు పోటీలను నిర్వహించారు. జిల్లా ఆథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ జిల్లా నలుమూలల నుండి షుమారు 80 మంది అథ్లెట్ల పాల్గున్నరని ,ఇందులో నుండి 15 మంది ని ఈ నెల 7 వ తేదీ హైదరాబాద్ ,గచ్చిబౌలి లోని గోపీచంద్ అకాడమీ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర కిడ్స్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలకు పంపుతామని తెలిపారు.

# సింగరేణి బొగ్గు బ్లాక్ లు వేలం రద్దు చెయ్యాలి ఏఐటీయూసీ

**జులై 5 నుండి 18 వరకు దశల వారి ఆందోళనలను జయ ప్రదం చెయ్యండి.**

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్శింహా రావు పిలుపు.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(3) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం శేషగిరి భవన్ నందు జరిగిన ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బ్యారార్ల ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పకృతి ప్రసాదించిన సహజ వనరులు ప్రతి పౌరుడు కి దక్కాలి ఈ భూమి మీద వ్యక్తులకు హక్కు కాకుండ ప్రభుత్వానికి హక్కు ఉండాలి అనేక ఏళ్లుగా పోరాడి సాధించు కున్న ప్రభుత్వ రంగ సంస్థల ను మోడీ ప్రభుత్వం అదానీ అంబాని లకు ప్రైవేట్ వ్యక్తుల కు అమ్ముకుంటున ప్రబుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు , కార్మికులు , ఉద్యోగులు సంఘటితంగా పోరాటాలు చెయ్యాలి అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహారావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గెద్దాడ నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి వానలకు కూలిన బ్రిడ్జి....!!



ముత్తారం,/జులై(3) (గౌతమ్ న్యూస్): ముత్తారం మండలం ఓడేడ్ వద్ద జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరువాగుపై గిడ్డర్లు మరోసారి కూలాయి. దాదాపు తొమ్మిదేళ్లుగా నత్తనడకన సాగుతున్న వంతెన నిర్మాణంలో నాణ్యతలోపం మరోసారి వెల్లడైంది. మంగళవారం సాయంత్రం భారీగా వీచిన గాలులకు గర్మిళ్లపల్లి వైపు వంతెన 17, 18 నంబరు పిల్లర్లపై ఐదు గిడ్డర్లు పెద్ద శబ్దంతో కింద పడ్డాయని స్థానికులు తెలిపారు. గాలి దుమారం రావడంతోనే గడ్డర్లు కూలిపోయినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పెద్దపల్లి జిల్లా ఆర్ అండ్ బీ ఇన్చార్జి అధికారి, ఈఈ నర్సింహాచారి పేర్కొన్నారు. అధికారులను క్షేత్రస్థాయికి పంపి ఘటనకు గల కారణాలు తెలుసుకుంటున్నామని చెప్పారు. 2016 ఆగస్టులో సుమారు రూ.49 కోట్ల అంచనా వ్యయంతో వంతెన పనులు ప్రారంభించారు. నిర్మాణ సమయంలో పలుమార్లు వచ్చిన వరదలకు సామగ్రి దెబ్బతినడం, గుత్తేదారులు మారడంతో పనులు ఆలస్యమయ్యాయి. రెండేళ్లుగా వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో గిడ్డర్లకు సపోర్టుగా ఉన్న చెక్కలు దెబ్బతిన్నాయి. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ 22న అర్ధరాత్రి గాలి దుమారానికి 1, 2 నంబరు పిల్లర్లలో మూడు గిడ్డర్లు కూలాయి.

# సెక్రటేరియట్ లో మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీ



హైదరాబాద్/జులై(3) (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని సెక్రటేరియట్ లో ఈరోజు మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి,ఆకస్మికంగా ఆర్ అండ్ బీ సెక్షన్లో తనిఖీలు చేశారు. సెక్రటేరియట్లో ఉద్యోగుల పనితీరు గురించి తెలుసు కోడానికి వెళ్లిన మంత్రి.. అక్కడ పరిస్థితి చూసి నిర్ఘాంతపోయారు. ఆర్ అండ్ బీ సెక్షన్లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఆయనకు.. ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. సమయం దాటిపోయినా చాలా మంది ఉద్యోగులు ఆఫీసుకు రాకపోవడంతో మంత్రి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ఉద్యోగులు ఉదయం 10 గంటలకు కార్యాలయాలకు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ, సెక్రటేరియట్ ఉద్యోగులు మాత్రం 11 గంటలైనా రాకపోవడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. 11 అయినా రాలేదు.. మళ్లీ 6గంటలకు వెళ్లిపోతారు.. మధ్యలో ఆఫ్ అంటూ మంత్రి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతోపాటు పలు వివ రాలను మంత్రి కోమటిరెడ్డి అడిగి తెలుసుకున్నారు.. కొన్ని విషయాలపై అధికా రులు స్పందించకపోవడంతో మీ వివరాలు మీకు కూడా తెలియదా అంటూ ఫైర్ అయ్యారు. ఇకపై ఉద్యో గులు సమయపాలన పాటించాలని.. ఇలా అయితే కుదరదంటూ వార్నింగ్ ఇచ్చారు...

# ధరణి దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**చెన్నారవుపేట తహసిల్ కార్యాలయాన్నీ పరిశీలించిన కలెక్టర్**



వరంగల్/జులై(3) (గౌతమ్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా బుధవారం చెన్నారవుపేట తహసిల్ కార్యాలయాన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ధరణి రికార్డులను పరిశీలించారు. అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ధరణి దరఖాస్తులను క్లియర్ చేయాలని, పెండింగ్ లేకుండా క్లియరెన్స్ వేగంగా జరుగాలని తహశీలుదార్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్ ఫణి కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సంజీవని బాల సదనాన్ని సందర్శించిన
# జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ /జులై(3) (గౌతమ్ న్యూస్): నర్సంపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంజీవిని బాల సదనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. సంజీవని బాల సదనంలో కలియతిరిగుతూ వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అనాధ పిల్లలతో కలసి కలెక్టర్ భోజనం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ బాలసదనంలో బాల బాలికలకు వేరువేరు భవనాలు ఉన్నందున వెంటనే ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కోల్పోయి అనాథగా మిగిలిన పిల్లలకు తాము ఉన్నామంటు హక్కున చేర్చుకోని అండగా నిలబడుతున్నాయని. బాలసదన ఆశ్రమం ఆడపిల్లలకు రక్షణతోపాటు నాణ్యమైన విద్యాభ్యాసాన్ని అందిస్తు తల్లిదండ్రుల కంటే ఎక్కువ





స్థాయిలో పిల్లలకు ప్రేమను పంచుతూ అనాథ చిన్నారులకు అండగా నిలబడడమే కాక వారి జీవితానికి భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ కృష్ణవేణి నర్సంపేట తాసిల్దార్ రాజేష్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, బాల సదనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బందు జనరల్ బాడీ సమావేశంలో సొంత పార్టీ పైనే విలక్షణమైన వ్యాఖ్యలు

## మాజి సర్పంచ్,సొసైటీ డైరెక్టర్,విమర్శలు.

బయ్యారం/జులై(3) (గౌతమ్ న్యూస్): బయ్యారం మండల కేంద్రంలోని రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతుబంధు పథకం పై రైతుల సలహాలు సూచనలు చేయుటకు




జనరల్ బాడీ సమావేశ కార్యక్రమము సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు




శాసనసభ్యులు కోరం కనకయ్య,మహబూబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు పోలబోయిన వెంకటేశ్వర్లు , ఉప్పలపాడు గ్రామ సొసైటీ డైరెక్టర్ కేతమల్లు మాట్లాడుతూ రైతుబంధు పథకంపై సలహాలు సూచనలు చేయకుండా మండలం మండలంలోని సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ బయ్యారం చెరువుకు కలిపి మండలంలోని పలు చిన్న చెరువుల గుండా తులారం ప్రాజెక్టు అభివృద్ధి కాలువల వచ్చే విధంగా నాయకులకు కృషి చేయాలని, పూర్తిగా ఏజెన్సీ మండలంలో రైతులకు రెండు పంటలు పండే విధంగా కృషి చేయాలని,జూన్ మాసంలోనే రైతులకు రైతు బందు ఒకేసారి 15 వేలు ఇవ్వాలని, పురుగుమందుల,విత్తనాలు,ఎరువుల రేట్లు పెరిగాయని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పై పరోక్ష విమర్శలు చేస్తూనే,,,మా సూచనలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఎదుట పరోక్ష విమర్శల సూచనలు చేయడంతో రైతులు అవాక్కయ్యారు.అక్కడే స్టేజీపై ఉన్న మూల మధుకర్ రెడ్డి అతనిని వారించి ఇది సందర్భం కాదని,నీటి సమస్యపై మరో కార్యక్రమం నిర్వహిస్తామని,రైతు బంధు పై మాత్రమే మాట్లాడమని హెచ్చరించారు, దీనితో అక్కడికి వచ్చిన మండల రైతులు కాంగ్రెస్ పార్టీలోనే రెండు వర్గాల నాయకులు భిన్న వాదనలు వినిపించడం ఏమిటని రైతులు చర్చించుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు,సొసైటీ డిసిసి అధికారి వెంకటేశ్వరరావు మండల రైతులు తదితరులు పాల్గొన్నారు,

# దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు బొగ్గు గనుల వేలం

**బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు అప్పటించాలి.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**

**జూలై 5న కలెక్టరేట్ ముట్టడికి వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(3) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ప్రజలకు చెందాల్సిన బొగ్గు సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే కేంద్రంలోని మోడీ సర్కార్ బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు సిద్ధమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వర్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బొగ్గుగనుల వేలం నిర్ణయాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఆందోళన, పోరాట కార్యక్రమాలపై బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వానికి దేశాన్ని, దేశ సంపదను రక్షించాలని ఆలోచన లేదని, కేవలం అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. అధికారం రాకముందు రాష్ట్ర కాంగ్రెస్ గనుల వేలాన్ని వ్యతిరేకించి అధికారం రాగానే వేలాన్ని సమర్ధించడం సిగ్గు చేటన్నారు. తక్షణమే వేలం ప్రక్రియను ఉపసంహరించుకొని సింగరేణికి బొగ్గు బ్లాకులను అప్పటిగించి సంస్థను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వేలం ప్రక్రియను నిరసిస్తూ వామపక్షాలు, వామపక్ష ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఈ నెల 5న కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికులతోపాటు అన్నివర్గాల ప్రజలు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, లిక్కి బాలరాజు, భూక్యా దస్రు, పి.శ్రీనివాస్, బానోత్ ఉక్లా, నూనావత్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 213 మంది ఖైదీల విడుదల..!

హైదరాబాద్,/జులై(3) (గౌతమ్ న్యూస్): తెలంగాణలో రాష్ట్రంలో పలువురు ఖైదీల మంచి ప్రవర్తన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఖైదీ లను విడుదల చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 213 మంది ఖైదీ లు విడు దలవుతున్నారు. అంతేకా దండోయ్.. వీరందరికీ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తోంది జైళ్ల శాఖ. ఇందుకోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను కూడా ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డిజి సౌమ్య మిశ్రా, మాట్లాడుతూ.. విడుదలవుతున్న ఖైదీలకు శుభాకాంక్షలు తెలియజే శారు. తెలంగాణ జైళ్ళ శాఖ చరిత్రలో నేడు ఓ మైలు రాయి లాంటిదని అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఖైదీల కుటుంబ సభ్యులు ప్రజావాణిలో తమ కుటుంబ సభ్యుల విడుదలకు చొరవ చూపాలని దరఖాస్తులు ఇచ్చారన్నారు. ఈ వినతులను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి ఒక హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం గైడ్లైన్స్ ప్రకారం.. ఈ హైలెవెల్ కమిటీ ఒక లిస్ట్ తయారు చేసిందన్నారు. ఆ లిస్ట్ను కేబినెట్కు పంపా మని.. కేబినెట్ ఆమోదం పొందిన తరువాత.. గవర్న ర్ కూడా ఆమోదించారని డీజీ తెలిపారు. దీంతో ఖైదీల విడుదలకు హోంశాఖ సెక్రటరీ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. 205 మంది యావజ్జీవ కారాగర శిక్ష అనుభవించిన ఖైదీలు.. 8 మంది స్వల్ప కాలిక శిక్ష పడిన ఖైదీలు నేడు విడుదలవుతున్నారని డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. విడుదలవుతున్న ఖైదీలంద రికీ జీవితంలో ఇది రెండో అవకాశం అని.. ఈ అవకా శాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని హితవు చెప్పారు. జైళ్లలో కేవలం శిక్ష మాత్రమే కాదు.. శిక్షణ కూడా ఇచ్చా మన్నారు. ఖైదీలకు పలు వృత్తి విద్య నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. జైలులో ఖైదీలు తయారు



చేసే వస్తువులకి మార్కెట్లో డిమాండ్ ఉందన్నారు. జైలుకు వచ్చిన వారిలో నిరక్షరాస్యులను సైతం అక్షరాస్యులుగా మార్చమ న్నారు. జైలులో చదువు కుని కొందరు ఖైదీలు పట్టభద్రులు అయ్యారని.. గోల్డ్ మెడల్ కూడా సాధించారని డీజీ చెప్పారు. కాగా, ఖైదీలు విడుదల అయ్యాక వారికి ఉపాధి ఎలా? అనే అంశంపై సీఎం, గవర్నర్ అడిగారని డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. 70 మంది ఖైదీలకు జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకుల్లో ఉపాధి కల్పించామన్నారు. శిక్షకాలంలో ఇస్తున్న జీతం కంటే.. ఎక్కువ జీతం ఇస్తున్నామని తెలిపారు. ముగ్గురు మహిళా ఖైదీలకు జైళ్ల శాఖ స్టోర్లలో ఉద్యోగాలి చ్చామని డీజీ తెలిపారు. ఇప్పటి వరకు విడుదలైన ఖైదీలలో మూడో వంతు ఖైదీలకు ఉపాధి కల్పించా మని వివరించారు. అంతేకాదు.. జైలు నుంచి విడుదలయ్యాక ఉపాధి దొరక్కపోతే ఖైదీలు తమను సంప్రదించొచ్చని.. ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామ ని, డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. కొంతమంది మహిళా ఖైదీ లు తమకు కుట్టు మిషన్ ఇస్తే ఉపాధి పొందుతామని అడిగారన్నారు. అడిగిన వారందరికీ కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విడుదలైన ఖైదీలు మంచి పౌరులుగా ఉండి సమాజ సేవలో పాలుపంచుకోవాలని సూచించారు డీజీ. విడుదలవుతున్న ఖైదీల పట్ల కుటుంబం, సమాజం సానుభూతితో ఉండాలని కోరారు. విడు దల అవుతున్న ఖైదీలకు ఇదే ఆఖరి అవకాశం అని స్పష్టం చేశారు. అలాగే జైలు నుంచి విడుదలవుతున్న ఖైదీలకు తమ స్వగ్రామా లకు వెళ్లడానికి ఉచిత రవాణా సౌకర్యం కల్పిం చామని తెలిపారు.

**జైళ్ళ వారీగా విడుదల అవుతున్న ఖైదీల వివరాలు..**

చర్లపల్లి కేంద్ర కార్యాలయం నుండి- 61,హైదరాబాద్ కేంద్ర కారాగారం నుండి- 27,వరంగల్ కేంద్ర కారాగారం నుండి - 20,చర్లపల్లి ఓపెన్ ఎయిర్ జైలు నుండి- 31,మహిళల ప్రత్యేక కారాగారం నుండి -35,సంగారెడ్డి కేంద్ర కారాగారం నుండి- 1,నిజామాబాద్ కేంద్ర కారాగారం నుండి- 15,మహబూబ్నగర్ జిల్లా జైలు నుండి- 2,నల్లగొండ జిల్లా జైలు నుండి- 4,ఆదిలాబాద్ జిల్లా జైలు నుండి- 3,కరీంనగర్ జిల్లా జైలు నుండి- 7,ఖమ్మం జిల్లా జైలు నుండి -4,ఆసిఫాబాద్ స్పెషల్ సబ్ జైలు- 3,మొత్తం 213 మంది నేడు విడుదలవుతున్నారు...

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచండి

## మంత్రి శ్రీధర్ బాబు

భూపాలపల్లి /జులై(3) (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకునాణ్యమైన విద్యను అందించాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. డిగ్రీ, పీజీ, బీఈడీ, టీటీసీ చదివిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ఉంటుందని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మల్హర్ రావు మండలం వల్లెంకుంట గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.12 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరిగేందుకు ప్రభుత్వం పాఠశాలల మరమ్మతుల కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. 8 మంది ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలో 36 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నా రని, బడిబాట



కార్యక్రమం లో విద్యార్థుల నమోదుకు చేపట్టిన చర్యలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో 48 మంది విద్యార్థులున్నారని, మధ్యాహ్న భోజన పథకాని కి గ్యాస్ మంజూరు చేస్తున్న ట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఫోటోలు దిగి బాగా చదువు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరగా.. స్పదించిన మంత్రి అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారంగా 317 రాష్ట్రపతి ఉత్తర్వులు తయారు చేశారన్నారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించిన ప్రభుత్వం సవరణ చేసేందుకు కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. బుధవారం మలహార్ మండలంలోని కొయ్యూరు నుండి రుద్రారం వరకు 20 కోట్ల వ్యయం తో నిర్మించనున్న రోడ్డు విస్తీర్ణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జడ్పి సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, పంచాయతీరాజ్ ఈ ఈ దిలీప్, మండల ప్రత్యేక అధికారి అవినాష్, చింతల పల్లి ఎంపీపీ మలహల్ రావు,జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి,తోపాటు.. డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, తాడిచెర్ల పిఏసిఎస్ తాత్కాలిక చైర్మన్ ఇప్ప మొండయ్య,మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్/జులై(3) (గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను వరంగల్ జిల్లా కలెక్టర్ శారదా దేవి సందర్శించారు. ఈ సందర్భంగా పలు తరగతులను పరిశీలిస్తూ సమర్ధ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రతిరోజు పాఠశాలకు వచ్చి పరిశుభ్రం చేసేలా ఎంపీడీవోను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో గుర్తించి చేపడుతున్న పాఠశాలకు సంబంధించిన అభివృద్ధి పనులన్నింటిని వారం రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. వారం రోజుల అనంతరం పాఠశాలను మళ్ళీ సందర్శిస్తానన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ ఫణి కుమార్, ఇంచార్జి ఎంపిడిఓ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు,





అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయన్పాడు గ్రామంలో సర్వే నంబర్ 70 లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను రైతులు కోరిన మేరకు, జిల్లా కలెక్టర్ స్వయంగా గ్రామంలో సందర్శించారు. సర్వే నంబర్ 70 అటవీ భూమి అని, నిబంధనల ప్రకారం ఈ భూమికి అసైన్మెంట్ పట్టాలు వర్తించవని స్థానిక




తహశీల్దార్ కలెక్టర్ కు వివరించగా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఈ భూమిలో దున్నుతున్న రైతులు, వారికున్న ఆధారాల వివరాలతో కూడిన పూర్తి నివేదిక పక్షం రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఇక నుంచి ఆన్ లైన్లోనే సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు

హైదరాబాద్/జులై(3) (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రజలు ఇక నుంచి సీఎం సహాయనిధి అప్లికేషన్స్ ఆన్ లైన్లోనే స్వీకరించాలని ప్రభుత్వం డిసైడ్ అయ్యింది. సీఎం ఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహిం చాలని సీఎం రేవంత్ రెడ్డి, ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.దీనికోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో ఓ వెబ్ సైట్ ను ప్రత్యేకంగా రూపొందిం చారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ వెబ్ సైట్ ను ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టినట్లుగా పెద్దెత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఈ విధానాన్ని రూపొందించా రు.ఇప్పటి నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖా స్తులు ఈ వెబ్ సైట్లోనే అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. సీఎంఆర్ఎఫ్ కోసం తమ దగ్గరకు వచ్చే వారి వివరాలను తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్ లోడ్ చేయాలి. దర ఖాస్తుల్లో సంబంధిత దరఖాస్తుదారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరి గా ఉండాలి. అప్ లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబం ధించి ఒక కోడ్ ను ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగానే ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందించాల్సి ఉంటుంది...

## చిన్నారి కావ్య శ్రీ ని ఆశీర్వదించిన

### చిలువేరు సమ్మయ్య గౌడ్



మానుకోట జిల్లా /జులై(3) (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా, కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కేసముద్రం విలేజ్ మాజీ సర్పంచ్ గుతుప మణి రమేష్ ల కుమార్తె కావ్యశ్రీ నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారికి నూతన వస్త్రాలు బహుకరించి సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా తనకు ఉండాలని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దామర కొండ ప్రవీణ్, జాటోత్ హరీష్ నాయక్, కత్తెర శాల శ్రీను, ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, గండి వీరేందర్, పిన్ని రాము, గాజుల రవి, మిట్ట గడుపుల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



మానుకోట జిల్లా/ ఎరవెల్లి /జులై(3) (గౌతమ్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎర్రవెల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మరియు వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## ప్రజాక్షేత్రంలో ఉండేవారే రాజకీయాల్లో రాణిస్తారు..

### డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్




మరిపెడ /జులై(3) (గౌతమ్ న్యూస్): నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి వారి సమస్యలు పరిష్కరించే వారే రాజకీయాల్లో రాణిస్తారని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునా యక్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పదవీకాలం పూర్తయిన ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులకు కత్తితో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ జీవితంలో పదవులు శాశ్వతం కాదన్నారు. వారికి ప్రజాసేవ ముఖ్యమన్నారు. పదవుల్లో ఉన్నప్పుడు చేసే పనులే రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేస్తాయని వివరించారు. కార్యక్రమంలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర, జడ్పీటీసీ తేజావత్ శారద, వైస్ ఎంపీపీ రుకున్న గాదె అశోక్ రెడ్డి, వ్యవసాయ అధికారి వీరాసింగ్, మంగమ్మ, కొమ్ము దర్యాప్తు నరేష్, కొంపెల్లి సత్యనారాయణ రెడ్డి, పులుసు రజిత చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిపై శ్వేతపత్రం విడుదల.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



బుద్ధి, జ్ఞానం ఉన్న ఎవరైనా రాష్ట్ర రాజధానిగా అమరావతిని కాదనలేరని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతిపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ మూలకైనా సమాన దూరంలో ఉండేలా అమరావతి ప్రాంతాన్ని ఎంచుకున్నామని స్పష్టం చేశారు. తమ అధ్యయనంలో అత్యధిక శాతం మంది విజయవాడ, గుంటూరు మధ్యలోనే రాజధాని ఉండాలని చెప్పారని, ఆ విధంగానే ముందుకెళ్లామని వివరించారు. రాజధాని కోసం చేపట్టిన ల్యాండ్ పూలింగ్ ప్రపంచంలోనే అతి పెద్ద కార్యక్రమం అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ బ్యాంకు దీన్ని కేస్ స్టడీగా తీసుకుందని వివరించారు. వేల మంది రైతులు స్వచ్ఛంధంగా భూములు ఇచ్చారని గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్టు తెలిపారు. అమరావతిని మాజీ సీఎం జగన్ కూడా ఆమోదించారని పేర్కొన్నారు. లండన్ మ్యూజియంలో అమరావతికి ఒక గ్యాలరీ పెట్టారని తెలిపారు. అమరావతి అనేది ఆ కాలంలో ప్రముఖ నగరమని, అమరావతి పేరును కేబినెట్‌లో వందశాతం అంగీకరించారని సీఎం తెలిపారు. ప్రతి గ్రామం నుంచి మట్టి, నీరు తెచ్చి అమరావతిలో ఉంచామని, దేశంలోని ప్రముఖ దేవాలయాల నుంచి మట్టి, జలం తీసుకొచ్చామని, ఆ పవిత్ర జలం, మట్టి మహిమ అమరావతిలో ఉందన్నారు. యమునా నది నీరు, పార్లమెంట్ మట్టిని ప్రధాని మోదీ తెచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. "29 వేల మంది రైతులు 34,400 ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారు. రైతులు ఇచ్చిన భూమికి ఏటా పరిహారం ఇచ్చాం. పదేళ్ల వరకు పరిహారం ఇస్తామని రైతులకు చెప్పాం. రైతు కూలీలకు కూడా పరిహారం ఇచ్చాం. రైతులు ఇచ్చింది, ప్రభుత్వ భూమి కలిపి 53,745 ఎకరాలు సమకూరింది. రాజధాని రాష్ట్రానికి నడి మధ్యనే ఉండాలని ఆనాడు ప్రతిపక్షనేతగా జగన్ చెప్పారు. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ ఏం చేశారో ప్రజలే చూశారు" అని సీఎం చంద్రబాబు అన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఎలాంటి ప్రొసీజర్ లేకుండా ప్రజా వేదికను కూల్చారని తెలిపారు. మూడు రాజధానుల కోసం జగన్ ఎన్ని విన్యాసాలు చయాలో.. అన్ని విన్యాసాలు చేశారని మండిపడ్డారు. ప్రజా వేదిక శిథిలాలను అలాగే ఉంచాలని నిర్ణయించామని, భవిష్యత్ తరాలు ఈ విధ్వంసాన్ని చూడాలనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. కాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు అప్పట్లో యూఎస్‌లోని ప్రతి కంపెనీకి తిరిగానని సీఎం చంద్రబాబు చెప్పారు. సైబర్ టవర్‌ను నిర్మించాక సంస్థల్ని రప్పించేందుకు 14 రోజులు యూఎస్‌లో తిరిగానన్నారు. సైబరాబాద్‌ను అభివృద్ధి చేస్తుంటే వాస్తుకు విరుద్ధంగా అటు వైపు వెళ్తున్నారేంటని చాలా మంది అన్నారని, భూమి అటువైపే ఉందని చెప్పానని చంద్రబాబు తెలిపారు. పైపులైను ద్వారా కృష్ణా జలాలు తెచ్చానని, మైక్రోసాఫ్ట్ సీఈవో కూడా హైదరాబాద్‌లో పని చేశారని చంద్రబాబు తెలిపారు.

# ద్వితీయ శ్రేణి నగరాల్లో ఈవీలకు డిమాండ్

### పెద్ద, మధ్య స్థాయి నగరాల మధ్య తగ్గుతున్న అంతరం


### బ్లూమ్‌బర్గ్‌ఎన్‌ఈఎఫ్ నివేదిక

### 10 రాష్ట్రాల్లో అధ్యయనం



ముంబై: ఎలక్ట్రిక్ వాహనాలకు (ఈవీ) డిమాండ్ విషయంలో పెద్ద, మధ్య స్థాయి నగరాల మధ్య అంతరం తగ్గుతోందని ఒక నివేదికలో వెల్లడైంది. దీని ప్రకారం ఈవీలకు తదుపరి డిమాండ్ ద్వితీయ శ్రేణి నగరాల నుంచి రానుంది. బ్లూమ్‌బర్గ్‌ఎన్‌ఈఎఫ్ (బీఎన్‌ఈఎఫ్) 10 రాష్ట్రాల్లోని 207 నగరాల్లో ఎలక్ట్రిక్ టూవీలర్లు, కార్లపై నిర్వహించిన అధ్యయనంలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం కొన్ని ద్వితీయ శ్రేణి మార్కెట్లలో టూవీలర్ల అమ్మకాలు .. మెట్రోపాలిటన్ నగరాలను కూడా దాటేశాయి. టైర్ 2 సిటీలను తీసుకుంటే అందులోనూ రాష్ట్రాల రాజధానుల్లో ఎలక్ట్రిక్ కార్ల విక్రయాలు అత్యధికంగా ఉంటున్నాయి. నివేదికలోని మరిన్ని విశేషాలు.. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు వేగంగా పెరుగుతున్నాయి. అయితే, 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో విక్రయాల మధ్య అంతరాలు గణనీయంగా ఉన్నాయి. జనాభా అధికంగా ఉండి, అభివృద్ధి చెందిన, సంపన్న ప్రథమ శ్రేణి నగరాలు ప్రస్తుతం ఈవీలకు ప్రధాన హబ్‌లుగా ఉంటున్నాయి. ద్వితీయ శ్రేణి నగరాల్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈవీల తయారీ సంస్థలు కార్యకలాపాలను మరింతగా విస్తరించి, సరైన వ్యూహాలు పాటిస్తే ఈ నగరాల్లో డిమాండ్ పుంజుకోగలదు. ఇక అవగాహన, ఆదాయాలు పరిమితంగా ఉండే చిన్న నగరాల్లో ఈవీల విక్రయాలు పెరగాలంటే పాలసీపరమైన మద్దతు కీలకంగా ఉంటుంది. విద్యుత్ టూవీలర్లు, కార్ల వినియోగానికి సంబంధించి ప్రథమ శ్రేణి నగరాల్లో బెంగళూరు అన్నింటికన్నా ముందు ఉంది. సంపన్న నగరాల్లో ఈవీల వినియోగం అధికంగా ఉండటానికి పలు కారణాలు ఉన్నాయి. స్థిరంగా కాస్త ఎక్కువ ఆదాయం చేతికి వచ్చే యువ జనాభా ఎక్కువగా ఉండటం, పూర్తిగా ఎలక్ట్రిక్ క్యాబ్‌లనే నడిపే ఆపరేటర్లు విస్తరిస్తుండటం, ఈవీ మోడల్స్ లభ్యత పెరుగుతుండటం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. రాజస్థాన్‌లోని అయిదు టైర్ 2 సిటీల్లో అమ్ముడైన మొత్తం ఎలక్ట్రిక్ కార్లలో జైపూర్ వాటా అత్యధికంగా 79శాతంగా నమోదైంది. 2022లో జైపూర్‌వాసులు 1,000 కన్నా తక్కువ ఎలక్ట్రిక్ కార్లు కొనగా 2023లో ఏకంగా 2,400 పైచిలుకు కార్లను కొన్నారు. 10 రాష్ట్రాలవ్యాప్తంగా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో హై-స్పీడ్ ఎలక్ట్రిక్ టూ వీలర్ల అమ్మకాల వార్షిక వృద్ధి రేటు .. ప్రథమ శ్రేణి నగరాలను మించి నమోదైంది. 70 ద్వితీయ శ్రేణి పట్టణాల్లో 51 శాతంగా, 131 తృతీయ శ్రేణి పట్టణాల్లో 30 శాతంగా ఉంది. పలు ద్వితీయ శ్రేణి పట్టణాల్లోని ఎలక్ట్రిక్ టూ-వీలర్ల మార్కెట్లు.. ప్రథమ శ్రేణి మార్కెట్లను మించి ఉంటున్నాయి. 2023లో అహ్మదాబాద్ (17,300), ముంబై (13,800), చెన్నై (13,710)కి మించి సూరత్‌లో 20,150, జైపూర్‌లో 18,600 అమ్ముడయ్యాయి. నాగ్‌పూర్‌లో దాదాపు రాజధాని ముంబై స్థాయిలో 13,730 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కొల్హాపూర్, ఇండోర్ వంటి నగరాలు కూడా క్రమంగా పుంజుకుంటున్నాయి. వాహనాల తయారీ సంస్థలు చిన్న పట్టణాల్లో తమ విక్రయాలు, డీలర్‌షిప్ నెట్‌వర్క్‌లను పెంచుకుంటున్నాయి. వినియోగదారుల్లో అవగాహన పెంచేందుకు, వారికి ఈ వాహనాలు మరింతగా అందుబాటులోకి వచ్చేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. పెట్రోల్‌తో నడిచే వాహనాల స్థాయికి రేట్లు తగ్గితే తప్ప తృతీయ శ్రేణి పట్టణాల్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పాలసీపరమైన మద్దతు, ముఖ్యంగా ఆర్థికంగా సబ్సిడీలు ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది.

# సెన్సెక్స్ 100 టూ 80,000..!



భవిష్యత్తులో అంతర్జాతీయ అనిశ్చితులు రావొచ్చు. దేశాల మధ్య యుద్ధాలు జరగొచ్చు. కమోడిటీ, ఈక్విటీ మార్కెట్లు భారీ నష్టాల్లోకి వెళ్లొచ్చు. అయినా సరే అన్నింటినీ తట్టుకుని పెట్టుబడి విషయంలో క్రమశిక్షణ పాటిస్తే 20-30 ఏళ్లలో ఇన్వెస్టర్ల సంపద భారీగా పెరుగుతుందని నిపుణులు విశ్వసిస్తున్నారు. మార్కెట్‌లు గతంలోనూ చాలా అనిశ్చితులను తట్టుకుని ఇన్వెస్టర్లకు పెద్దమొత్తంలో సంపద సృష్టించాయి. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లు జీవితకాల గరిష్టాలను తాకుతున్నాయి. 1979లో 100 పాయింట్లు ఉన్న సెన్సెక్స్ ప్రస్తుతం 80,000 మార్కు చేరింది. నిఫ్టీ 24,200 మార్కు దాటింది. ఇన్నేళ్ల చరిత్రలో మార్కెట్ ఎన్నో ఆటుపోట్లను తట్టుకుంది. ఆ విషయాలేంటో తెలుసుకుందాం. 100 పాయింట్లు: ఏప్రిల్ 3, 1979లో బీఎస్ఈ సెన్సెక్స్ 100 పాయింట్లను చేరింది. 1000 పాయింట్లు: జులై 23, 1990లో ఈ మార్కెను చేరుకుంది. 900 పాయింట్లు పెరగడానికి అప్పట్లో దాదాపు 11 ఏళ్లు పట్టింది. 5000 పాయింట్లు: సెన్సెక్స్ 1000 పాయింట్లు చేరుకున్నాక దేశీయంగా చాలా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జనవరి 17, 1991లో గల్ఫ్‌యుద్ధం మొదలైంది. జులై 24న మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కీలక మార్పులు తీసుకొచ్చారు. ఏప్రిల్ 26, 1992లో హర్షద్‌మెహతా కుంబకోణం సంచలనం సృష్టించింది. జనవరి 01, 1993 నుంచి భారత్‌లోకి ఎఫ్ఐఐల రాకమొదలైంది. అక్టోబర్ 28, 1997లో ఏషియన్ మార్కెట్‌లు కుప్పకూలాయి. మే 1,1998లో భారత్ న్యూక్లియర్ పరీక్షలు నిర్వహించింది. అక్టోబర్ 05, 1998లో యూఎస్‌లో ఆర్థిక అనిశ్చితుల కారణంగా భారత్‌లోని సెన్సెక్స్ ఒకేరోజు 7 శాతం కుంగింది. మే26, 1999లో పాకిస్థాన్‌పై భారత్ కార్గిల్ యుద్ధం ప్రకటించింది. డిసెంబర్ 30, 1999లో సెన్సెక్స్ 5000 మార్కును తాకింది. 10000 పాయింట్లు ఏప్రిల్ 13, 2000లో టెక్ కంపెనీలు భారీగా నష్టపోయాయి. మార్చి 30, 2001లో కేతన్‌ప్రకాశ్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. జులై 2, 2001లో 'బద్లా ట్రేడింగ్'ను రద్దు చేశారు. ఫిబ్రవరి 7, 2002లో ఎఫ్?ఐఐలకు డెరివేటివ్ ట్రేడింగ్‌లోకి అనుమతులు ఇస్తూ ప్రకటనలు జారీ చేశారు. ఫిబ్రవరి 6, 2006లో 10000 మార్కెను చేరింది. 25000 పాయింట్లు ఏప్రిల్ 26, 2007లో ఐపీఓ స్కామ్ వెలుగులోకి వచ్చింది. అక్టోబర్ 17,2007లో సెబీ ఎఫ్ఐఐల ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలో 50 శాతం ఉండేలా పార్టిసిపేటరీ నోట్ పద్ధతిలో మార్పులు తీసుకొచ్చింది. జనవరి 21, 2008 అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. మే 16, 2014లో సెన్సెక్స్ 25000 మార్కును తాకింది. 50000 పాయింట్లు మే 26, 2014లో నరేంద్రమోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. నవంబర్ 9, 2016లో రూ.500, రూ.1000 పెద్దనోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. జులై 1, 2017లో జీఎస్టీను అమలులోకి తీసుకొచ్చారు. సెప్టెంబర్ 14, 2018లో ఎల్ అండ్ ఎఫ్ఎస్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. మార్చి 24, 2020లో కొవిడ్ వైరస్ కారణంగా దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించారు. జనవరి 21, 2021లో సెన్సెక్స్ 50000 మార్కును చేరింది. 75000 పాయింట్లు జనవరి 24, 2023లో అదానీ గ్రూప్ సంస్థలపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికతో మార్కెట్‌లు కొంత రెడ్‌లో ముగిశాయి. నవంబర్ 29, 2023లో భారత్ కంపెనీలు 4 ట్రిలియన్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు చేరాయి. ఏప్రిల్ 9, 2024లో సెన్సెక్స్ చివరకు 75000 మార్కును కూడా విజయవంతంగా చేరుకుంది. ఐటీఆర్ ఫైలింగ్‌లో ద్రవ్యోల్బణాన్ని లెక్కిస్తున్నారా.. 80,039 పాయింట్లు మే 2024, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారతప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా ఈక్విటీ మార్కెట్లను ఉద్దేశించి దేశ ఆర్థిక వ్యవస్థపై సానుకూలంగా స్పందించారు. ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడి పెడితే రానున్న రోజుల్లో స్పష్టమైన ప్రభుత్వం ఏర్పడి ఇన్వెస్టర్ల సంపద మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత బుల్ ర్యాలీ కొనసాగుతోంది. దాంతో మార్కెట్‌లు కొత్త గరిష్ఠాలను చేరుతున్నాయి. జులై 03, 2024న సెన్సెక్స్ 80,039 మార్కును తాకింది.

# ఆటల రాజ్యంలో.. గెలుపు పాట!



గేమ్ ప్లేలోకి వెళితే... యాక్షన్ రోల్-ప్లేయింగ్ గేమ్ 'ఫైనల్ ఫాంటసీ'లో క్లైవ్ రాస్పెల్ అవుతారు. సాహస దారుల్లో ప్రయాణం చేస్తారు. జియోలొకేషన్-బేస్డ్ రోల్‌ప్లేయింగ్ గేమ్ 'డ్రాగన్ క్వెస్ట్ వాక్'లోకి వెళ్లి మాన్‌స్టర్‌లతో తలపడతారు. హిట్ పాయింట్స్ కొడతారు. గేమింగ్ జోన్‌లోకి అడుగు పెడితే యూత్‌కు ఉత్సాహమే ఉత్సాహం. నిన్నటి వరకు అయితే 'గేమింగ్' అనేది యూత్‌కు ప్యాషన్ మాత్రమే. ఇప్పుడు మాత్రం ఫ్యాన్సీ కెరీర్ కూడా. గేమ్ డెవలపర్ నుంచి నెరేటివ్ డిజైనర్ వరకు ఎన్నో అవకాశాలు వారి కోసం ఎదురు చూస్తున్నాయి. ఆన్‌లైన్ కోర్సులు చేయడం నుంచి పుస్తకాలు చదవడం వరకు ఎన్నో విధానాల ద్వారా గేమింగ్‌కు సంబంధించిన సాంకేతిక విషయాలపై పట్టు సాధిస్తున్నారు... వీడియో గేమ్స్ అనేవి యూత్‌కు ఇక 'జస్ట్ ఫర్ ఫన్' ఎంతమాత్రం కాదు. తమకు నచ్చిన రంగంలోనే యువత ఉపాధి అవకాశాలు చూసుకుంటోంది. వీడియో గేమ్‌లపై అంతకంతకూ పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలో డెవలపర్‌లు, డిజైనర్‌లు, టెస్టర్స్... మొదలైన నైపుణ్యవంతులకు డిమాండ్ పెరిగింది. 'గేమింగ్ అనేది ఇప్పుడు కేవలం రిక్రియేషన్ కాదు. సీరియస్ కెరీర్ ఆప్షన్' అంటుంది భోపాల్‌కు చెందిన అనీష. ఆమె గేమింగ్ లోకంలోకి వెళితే మరో లోకం తెలియదు. అలాంటి అనీష ఇప్పుడు గేమింగ్ ఇండస్ట్రీలోనే కెరీర్‌ను వెదుక్కునే ప్రయత్నం చేస్తోంది. 'గేమింగ్' అనే మహాప్రపంచంలోకి అడుగు పెట్టే ముందు... ఇన్-డిమాండ్ రోల్స్, స్కిల్స్, కోర్సులు....మొదలైన వాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుంటుంది యువతరం. 'గేమింగ్ ఇండస్ట్రీకి సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్‌కు వ్యయప్రయాసలు అక్కర్లేదు. ఆడుతూ పాడుతూ నేర్చుకోవచ్చు' అంటుంది ముంబైకి చెందిన కైరా. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఆన్‌లైన్ కోర్సు చేయడంతో పాటు బుక్స్ చదువుతోంది. గేమ్ డిజైన్‌కు సంబంధించి స్పెషలైజ్‌డ్ ప్రోగ్రామ్స్ చేసింది. గేమ్ మెకానిక్స్ క్రియేట్ చేసే గేమ్ డెవలపర్‌లు, వోవరాల్ కాన్సెప్ట్, స్టోరీలైన్, క్యారెక్టర్లు, గేమ్‌ప్లేపై దృష్టి పెట్టే గేమ్ డిజైనర్‌లు, బగ్స్ బాధ లేకుండా చూసే అసూరెన్స్ టెస్టర్‌లు, విజువల్ ఎలిమెంట్స్‌ను క్రియేట్ చేసే గ్రాఫిక్ ఆర్టిస్‌లు, యానిమేటర్‌లు, మ్యూజిక్, సౌండ్ ఎఫెక్ట్స్, వాయిస్ వోవర్‌లాంటి ఆడియో యాస్పెక్ట్స్‌కు సంబంధించిన సౌండ్ డిజైనర్‌లు...గేమింగ్ ఇండస్ట్రీకి సంబంధించి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. 'ఆసక్తి, ప్రతిభ ఉండాలేగానీ యువతరం తమను తాము నిరూపించుకోవడానికి గేమింగ్ ఇండస్ట్రీలో బోలెడు అవకాశాలు ఉన్నాయి' అంటున్నాడు వీఆర్ సొల్యూషన్స్ కంపెనీ 'ఆటోవీఆర్' సీయివో, కో-ఫౌండర్ అశ్విన్ జైశంకర్. 'ఎలాంటి అవకాశాలు ఉన్నాయి' 'ఏ కోర్సు చేస్తే మంచిది'లాంటి వాటి గురించి అశ్విన్ జైశంకర్‌లాంటి నిపుణులు చెబుతున్న విషయాలను యువతరం జాగ్రత్తగా వింటోంది. 'అన్‌రియల్ ఇంజిన్ డెవలపర్ కోర్సు, యూనిటీ సర్టిఫైడ్ డెవలప్ కోర్సు, గేమ్ డిజైన్ అండ్ క్రియేషన్ స్పెషలైజేషన్... మొదలైనవి గేమ్ క్రియేషన్‌కు సంబంధించిన సరిక్కయెన దారులు' అంటున్నాడు అశ్విన్ జైశంకర్. గేమింగ్ కంటెంట్‌కు పెరుగుతున్న డిమాండ్, గేమింగ్ కంపెనీల విస్తరణ కారణంగా గేమింగ్ పరిశ్రమలో ఎంట్రీ లెవల్ ఉద్యోగాల కోసం క్యాంపస్ నియామకాలు గణనీయంగా పెరిగాయి. ఎన్నో కంపెనీలు తమప్రాజెక్ట్‌లను దృష్టిలో పెట్టుకొని యూనివర్శిటీల నుంచి ప్రతిభావంతులైన వారిని నియమించుకుంటున్నాయి. మరోవైపు గేమింగ్ సెక్టార్‌లో 'ఫ్రీలాన్సింగ్ ట్రెండ్' పెరుగుతోంది. గేమ్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి కీలక దశలో ఫ్రీలాన్సర్‌లు కీలక పాత్ర పోషిస్తున్నారు. గేమ్ డెవలపర్‌ల నుంచి నెరేటివ్ డిజైనర్‌ల వరకు ఫ్రీలాన్సింగ్ చేయడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి.

### మార్పు వచ్చింది..

గేమింగ్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టే విషయంలో పిల్లల ఆసక్తి సరే, తల్లిదండ్రుల స్పందన ఏమిటి? అనే విషయానికి వస్తే... కొన్ని సంవత్సరాల క్రితం వరకు 'గేమింగ్ అనేది కెరీర్ ఆప్షన్ కాదు' అనే భావన వారికి బలంగా ఉండేది. ఈ పరిస్థితిలో ఇప్పుడు చాలా వరకు మార్పు వచ్చింది. 'ఒకప్పుడు గేమింగ్ ఇండస్ట్రీకి సంబంధించి ఎన్నో సందేహాలు ఉండేవి. ఇప్పుడు మాత్రం తమ పిల్లలను గేమ్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన కోర్సులలో చేర్పించడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఈ పరిణామం ఇండస్ట్రీకి ఎంతో బలాన్ని ఇస్తుంది' అంటున్నాడు గేమింగ్ కంపెనీ 'బ్యాక్‌స్టేజ్ పాస్' ఫౌండర్ సూర్య.

# తెలుగు విద్యార్థుల డెస్టినేషన్‌గా యూఎస్

### 2016తో పోల్చితే నాలుగు రెట్లు పెరిగిన విద్యార్థులు

### తెలుగు మాట్లాడే వారు అత్యధికంగా కాలిఫోర్నియాలోనే..

### యూఎస్‌లో మాట్లాడే 350 విదేశీ భాషల్లో తెలుగుకు 11వ స్థానం

### ఐటీ, ఫైనాన్స్ సెక్టార్లపై ఆసక్తి

హైదరాబాద్: ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులు తమ డెస్టినేషన్‌గా అమెరికాను ఎంపిక చేసుకుంటున్నారు. ఏటా 60 వేల నుంచి 70 వేల మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులు యూఎస్ చదువుల కోసం బ్యాగ్‌లు సర్దిపెట్టుకుంటున్నారు. యునైటెడ్ స్టేట్స్ సెన్సస్ బ్యూరో లెక్కల ఆధారంగా 2016తో పోల్చితే 2024 నాటికి అమెరికాలో తెలుగు వారి సంఖ్య నాలుగింతలు పెరిగిందని స్పష్టమవుతోంది. ప్రధానంగా కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూ జెర్సీ, డల్లాస్, నార్త్ కరోలినా, ఇల్లినాయిస్, వర్జీనియా, అట్లాంటా, ఫ్లోరిడా, జార్జియా, నాష్‌విల్లే తదితర సిటీల్లో తెలుగు వారి ప్రాబల్యం వేగంగా పెరుగుతోందని నివేదికలు పేర్కొంటున్నాయి. ఎంతలా ఉందంటే యూఎస్‌లో అత్యధికంగా మాట్లాడే విదేశీ భాషలు 350 ఉండగా అందులో తెలుగు 11వ స్థానంలో నిలిచింది.

ఐటీ, ఫైనాన్స్ రంగాలపై ఆసక్తి..

అమెరికా వెళుతున్న వారిలో దాదాపు 75 శాతం పైగా ఇక్కడ ఇక్కడే స్థిరపడుతున్నారు. ప్రధానంగా డల్లాస్, బే ఏరియా, నార్త్ కరోలినా, న్యూజెర్సీ, అట్లాంటా, ఫ్లోరిడా, నాష్‌విల్లే తదితర ప్రాంతాల్లో తెలుగు వారి ప్రభావం కనిపిస్తోంది. గతంలో స్థిరపడిన తెలుగు ప్రజలు పెట్టుబడులతో ముందుకొస్తున్నారు. మరికొంత మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. అయితే 80 శాతం కంటే ఎక్కువ మంది యువకులు ఐటీ, ఫైనాన్స్ రంగాలపైనే ఆసక్తి చూపిస్తున్నారని స్థానిక సర్వేల్లో వెల్లడైంది.

3.2 లక్షల నుంచి 12.3 లక్షల వరకు..

యూఎస్ సెన్సస్ బ్యూరో డేటా ప్రకారం 2016 నాటికి అమెరికాలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య 3.2 లక్షల మంది ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 12.3 లక్షలకు చేరింది. గతంలో వెళ్లి స్థిరపడిన నాలుగు తరాలకు చెందిన తెలుగు వారు, ఇటీవల కొత్తగా వెళ్లిన వారు సైతం అంతా అమెరికాను తమ సొంత ప్రాంతంలో ఉన్నట్లు భావిస్తున్నారు. తెలుగు మాట్లాడే వారు అత్యధికంగా కాలిఫోర్నియాలో 2 లక్షల మంది ఉండగా, టెక్సాస్ 1.5 లక్షలు, న్యూజెర్సీ 1.1 లక్షలు, ఇల్లినాయిస్ 83 వేలు, వర్జీనియా 78 వేలు, జార్జియా 52 వేల మంది ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి.

హిందీ, గుజరాతీ, తరువాతి స్థానంలో తెలుగు..

అమెరికాలో మాట్లాడే భారతీయ భాషల్లో అత్యధికంగా హిందీ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో గుజరాతీ, మూడో స్థానంలో తెలుగు ప్రజలు ఉన్నారు. అమెరికాలో సుమారు 350 విదేశీ భాషలు వాడుకలో ఉండగా అందులో తెలుగు భాష 11 స్థానంలో నిలిచింది. దీన్ని బట్టి అమెరికాలో తెలుగు ప్రజల సంఖ్యా ప్రభావం ఎంత వేగంగా పెరుగుతోందో స్పష్టం చేస్తోంది. ఏటా 60 వేల నుంచి 70 వేల మంది విద్యార్థులు అమెరికా వస్తున్నారని ఉత్తర అమెరికా తెలుగు భాషా సంఘం మాజీ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. వీరితో పాటు దాదాపు 10 వేల మంది హెచ్1బి వీసా హోల్డర్లు ఉంటున్నారు. ఇందులో 80 శాతం మంది తెలుగు సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు.

## "కాంగ్రెస్‌కి రిమోట్ కంట్రోల్ పాలన అలవాటు"..


# సోనియా గాంధీపై ప్రధాని విమర్శలు..



మంగళవారం లోక్‌సభలో ప్రతిపక్షాలను టార్గెట్ చేసిన ప్రధాని నరేంద్రమోడీ బుధవారం రాజ్యసభలో మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఆయన మాట్లాడుతూ, మరోసారి కాంగ్రెస్‌ని టార్గెట్ చేశారు. ప్రధాని ప్రసంగం సందర్భంగా ప్రతిపక్షాలు జోక్యం చేసుకునేందుకు అనుమతి ఇవ్వడానికి చైర్మన్ జగదీప్ ధంఖర్ నిరాకరించడంతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ప్రతిపక్ష ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశాయి. కాంగ్రెస్ మాజీ అధినేత్రి, రాజ్యసభ ఎంపీ సోనియాగాంధీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శలు గుప్పించడంపై ప్రతిపక్షాల వాకౌట్ జరిగింది. "ఈ వ్యక్తులు ఆటో పైలట్, రిమోట్ పైలట్‌లో ప్రభుత్వాన్ని నడపడం అలవాటు చేసుకున్నారు. వారికి పనిచేయడంపై నమ్మకం లేదు. ఎలా వేచి ఉండాలో తెలుసు" అని ప్రధాని అన్నారు. యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వాన్ని తెరవెనక నుంచి సోనియాగాంధీ నడిపించారని, రిమోట్ పాలన జరిగిందని పలు సందర్భాల్లో బీజేపీ ఆరోపించిన నేపథ్యంలో ప్రధాని నోటి నుంచి ఈ విమర్శలు వచ్చాయి. తాము గత 10 ఏళ్లలో కష్టపడి పనిచేశామని, అభివృద్ధి కోసం ఎలాంటి అవకాశాన్ని వదలలేదని పీఎం అన్నారు. గత 10 ఏళ్లలో కేవలం ఎంపరైజర్ మాత్రమే అని, ఇప్పుడు ప్రధాన విందు ప్రారంభమైందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని ప్రసంగిస్తుండగా, ప్రతిపక్షాలు "అబద్ధాలు చెప్పడం ఆపండి", "దయచేసి సిగ్గుపడండి" అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్షాల తీరుపై చైర్మన్ ధంఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నినాదాల మధ్యే ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగించారు. " అసత్యాలు వ్యాప్తి చేసే వారికి నిజం వినే ధైర్యం లేదు. ఈ విషయాన్ని దేశం మొత్తం గమనిస్తోంది. వారు సమాధానాలు వింటూ కూర్చోలేరు. వారికి అరవడం తప్ప వేరే మార్గం లేదు. వారు సభా సంప్రదాయాలనను అవమానపరుస్తున్నారు" అని ప్రధాని అన్నారు. నినాదాలు చేయడం, కేకలు వేయడం, పారిపోవడం ఇది వారి విధి అని అన్నారు. ఎమర్జెన్సీ గురించి ఈ రోజు ప్రధాని ప్రతిపక్షాలపై దాడిని మరింత తీవ్రం చేశారు.


## పరిపాలనను గాలికి వదిలేశారు.. ప్రతీకారం, పగ మీద దృష్టి పెట్టారు..

### కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్



మెదక్ : రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేశారు.. ప్రతీకారం, పగ మీద దృష్టి పెట్టారని కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలల్లోనే పల్లెలు మురికి కూపాలుగా మారాయి. ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు. ఏడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు. నిధులు లేక గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి. స్కూళ్లల్లో మిడ్ డే మీల్స్ కార్మికులకు జీతాలు లేవు. కరెంట్ బిల్లు కట్టలేదని ఓ స్కూల్‌కు కరెంట్ చేశారు. పాలనను గాలికి వదిలేశారు. ఎక్కడా చూసిన ఆత్మహత్యలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మరో రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించాడు. పరిపాలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారు. శాంతి భద్రతలు ఆగమయ్యాయి. రైతుబంధుకు దిక్కు లేదు. జులై వచ్చినా ఒక్క రూపాయి ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతుబంధు ఇచ్చేవాళ్లం. రైతుబంధు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి చాలా చోట్ల వరి నాట్లు పడలేదు. కేవలం మూడు శాతం మాత్రమే వరి నాట్లు పడ్డాయని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి ఇచ్చిండు. కాంగ్రెసోళ్లు పెన్షన్ల కింద రూ. నాలుగు వేలు ఇస్తమన్నరు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇంటికి రెండు పెన్షన్లు అన్నారు అతీగతీ లేదు. మే, జూన్ నెల పెన్షన్లు బాకీ పడ్డారు. ఏప్రిల్ నెల పెన్షన్ జూన్ 25కు ఇచ్చారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఏడు నెలల నుంచి రావట్లేదు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యాయి. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రోడ్లెక్కారు. ఎవర్నీ ఉద్ధరించారు మీరు. పరిపాలనను గాలికి వదిలేశారు.. కేవలం ప్రతీకారం, పగ మీద దృష్టి పెట్టారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రజలు ఊరుకోరు.. ఎన్నికలు రాక తప్పదు.. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకుంటారు. అందరూ ధైర్యంగా ఉండండి. తప్పకుండా అందరికీ భవిష్యత్ ఉంటది. కార్యకర్తలు అధైర్యపడొద్దు మనకు మంచి రోజులు వస్తాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా వస్తది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## జికా వైరస్‌పై అన్ని రాష్ట్రాలకు అలర్ట్ జారీ చేసిన కేంద్రం..



మహారాష్ట్రలో 'జికా వైరస్' కేసులు పెరుగుతున్న దృష్ట్యా కేంద్రం అప్రమత్తమైంది. జూలై 1 నాటికి పూణేలో 6 జికా వైరస్ కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో వ్యాధికి సంబంధించిన కేసులు నమోదవుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బుధవారం అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. గర్భిణీ స్త్రీలకు జికా వైరస్ పరీక్షలు నిర్వహించాలని, జికా వైరస్ పాజిటివ్‌గా తేలితే తల్లుల పిండాల పెరుగుదలను పర్యవేక్షించడం ద్వారా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్రాలనున కోరింది. ఇంటి ఆవరణలో ఏడిస్ దోమలు లేకుండా చూసేందుకు నోడల్ అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని, ఇందుకు హెల్త్ ఫెసిలిటీస్, ఆస్పత్రులు ఆదేశాలు జారీ చేయాలని సూచించింది. నివాస ప్రాంతాలు, కార్యాలయాలు, పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, సంస్థలు మరియు ఆరోగ్య సౌకర్యాలలో కీటకాలు లేకుండా నిఘా పెంచాలని, నియంత్రణ కార్యక్రమాలనున తీవ్రతరం చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. జూలై 1న పూణెలో ఇద్దరు గర్భిణులు సహా ఆరుగురికి జికా వైరస్ సోకింది. నగరంలోని ఎరంద్‌వానే ప్రాంతంలో నాలుగు, ముంధ్వా ప్రాంతంలో రెండు కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ ఏడెస్ దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుంది. ఇదే దోమ కారణంగా డెంగ్యూ, చికెన్ గున్యా ఇన్ఫెక్షన్లకు కూడా కారణమవుతుంది. 1947లో తొలిసారిగా ఉగాండాలో జికా వైరస్‌ని గుర్తించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలలో జికా వైరస్ పిండం ఎదుగుదల, మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపిస్తుంది.

## ప్రతీ రైతుకు రూ.2లక్షలు రుణమాఫీ చేయాలి



మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతు పై ఉన్న రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చారు. కానీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత రుణమాఫీ చేయలేదు. ఇప్పుడు ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతామని చెబుతున్నారు. తాజాగా రుణమాఫీపై కమిటి వేసి ఎవరికి చేయాలో ఎవరికి చేయకూడదతో పవిశీలిస్తామంటూ కబుర్లు చెబుతున్నారని ఎంపీ రఘునందన్ ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర రైతుల ఉండి భూమి ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం మోస పూరిత హామీలు ఇచ్చిందని.. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి వల్లే రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకున్నాడని హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు.

# టీపీసీసీ చీఫ్.. కసరత్తు కొలిక్కి

### టీపీసీసీ చీఫ్ రేసులో మహేశ్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీ, అంజన్
### అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, బలరాం నాయక్ కూడా..
### మహేశ్ వైపే అధిష్టానం మొగ్గు చూపే చాన్స్..
### 6లోగా ప్రకటన?



హైదరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన అధ్యక్షుడి నియామక కసరత్తు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. గత 20 రోజులుగా అధిష్టానం పరిశీలనలో ఉన్న కొత్త అధ్యక్షుడి ఎంపిక వ్యవహారం పలుమార్లు చర్చల అనంతరం తుది దశకు చేరుకుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలంటు న్నాయి. బీసీ సామాజిక వర్గానికి చెందిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీలు మధుయాష్కీ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ పేర్లు అధిష్టానం తుది పరిశీలనలో ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, బలరాం నాయక్‌ల పేర్లను కూడా అధిష్టానం పరిశీలిస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఎస్సీ కోటాలో తమ జిల్లాకు చెందిన అడ్లూరి లక్ష్మణ్‌కు అవకాశం ఇవ్వాలని మంత్రి డి.శ్రీధర్‌బాబు, సీనియర్ నేత జీవన్‌రెడ్డి అధిష్టానాన్ని కోరినట్లు తెలుస్తోంది. అన్ని ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం వారిలో ఒకరిని ఈ నెల ఆరో తేదీలోగా పీసీసీ చీఫ్‌గా ప్రకటిస్తారని గాంధీ భవన్ వర్గాలు అంటున్నాయి. దీనిపై తుది నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలతో మరోమారు అధిష్టానం చర్చించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. వారితో చర్చించాక టీపీసీసీ అధ్యక్షుడి ఎంపికపై అధిష్టానం తుది నిర్ణయం తీసుకోనుంది. అయితే మహేశ్‌కుమార్ గౌడ్ వైపు అధిష్టానం మొగ్గుచూపే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు అంటున్నాయి.

### మంత్రివర్గం రేసులో బాలూనాయక్, టి. రామ్మోహన్‌రెడ్డి

మంత్రివర్గ విస్తరణలో నల్లగొండ జిల్లాకు చెందిన లంబాడా సామాజికవర్గానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యే ఎన్. బాలూనాయక్‌కు అవకాశం దక్కనున్నట్లు తెలుస్తోంది. గిరిజన వర్గాల నుంచి ఆదివాసీలకు ఇప్పటికే కేబినెట్‌లో స్థానం కల్పించినందున లంబాడా సామాజికవర్గానికి కూడా అనివార్యంగా మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంటుందని, ఈ కోటాలో బాలూనాయక్ పేరు కూడా ఉందని తెలుస్తోంది. బాలూనాయక్‌కు మంత్రి పదవి లభిస్తే డిప్యూటీ స్పీకర్‌గా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే అదే జిల్లాకు చెందిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి కూడా మంత్రివర్గంలో స్థానం కోసం ఢిల్లీలోనే ఉండి ప్రయత్నాలు చేస్తున్నారు. వారిలో ఎవరిని ఏ పదవికి ఎంపిక చేయాలనే విషయంపైనా బుధవారం నాటి చర్చల్లో స్పష్టత రానుంది.

### పీసీసీ చీఫ్‌గా నా పేరు పరిశీలించండి

ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసి కోరిన మహేశ్‌కుమార్‌గౌడ్

న్యూఢిల్లీ: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్‌గా తన పేరును పరిశీలించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో ఖర్గేను ఆయన కలిశారు. పీసీసీ చీఫ్ పదవి ఆశిస్తున్న నేతలు అధిష్టానం పెద్దలను కలుస్తూ తమ పేర్లను పరిశీలించాలని కోరుతున్నారు. అందులో భాగంగానే మహేశ్‌కుమార్‌గౌడ్ ఖర్గేను కలిసి తన పేరును పరిశీలించాలని కోరినట్లు తెలిసింది. ఆయన ఇటీవల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీతోపాటు జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కూడా కలవడం తెలిసిందే.

# భారీ విజయం... భావి ప్రయాణం...




శనివారం రాత్రి పొద్దుపోయాక... అద్భుతమే జరిగింది. గతంలో అనేకసార్లు ఊరించి ఉసూరుమనిపించినట్టే ఈసారీ ఫలితం అటూ ఇటూగా ఉంటుందేమోనని భయపడుతున్న క్రీడాభిమానుల సందేహాలు తుదిఘట్టంలో పటాపంచలయ్యాయి. పదిహేడేళ్ళ సుదీర్ఘ నిరీక్షణ ఫలించింది. భారత క్రికెట్ జట్టు విజయపతాకం ఎగరేసింది. పొట్టి క్రికెట్ విధానంలో తొలి ప్రపంచ కప్‌ను 2007లో గెలిచిన భారత జట్టు... మళ్ళీ ఇన్నేళ్ళ తర్వాత తొమ్మిదో ప్రపంచ కప్‌ను అందుకుంది. మరెక్కడా లేనంత భారీగా, హంగులూ ఆర్భాటాలతో ఆకర్షణీయంగా, అత్యంత సంపన్నంగా టీ20 లీగ్‌ను జరిపే భారత్ మరోసారి ఆ ఫార్మట్‌లో జగజ్జేతగా నిలిచింది. జూన్ 29న వెస్టిండీస్‌లోని బార్బడోస్‌లో ఆఖరు దాకా ఉత్కంఠగా సాగిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్– 2024 ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై 7 పరుగుల తేడాతో భారత జట్టు సాధించిన విజయం చిరకాలం గుర్తుండిపోతుంది. అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా ఆతిథ్యమివ్వగా, న్యూయార్క్‌లో కొత్తగా వెలసిన స్టేడియమ్ మొదలు వివిధ కరేబియన్ దీవుల్లో సాగిన ఈ వరల్డ్ కప్ కొత్త ఉత్తేజం తెచ్చింది. చివరకు కప్ గెలుపుతో కోచ్‌గా ద్రావిడ్‌కూ, టీ20ల నుంచి రోహిత్ శర్మ, కోహ్లీ, రవీంద్ర జడేజాలకూ తీయటి వీడ్కోలు దక్కింది. గతంలో ఎన్నో విజయాలు సాధించినా... ఫార్మట్ ఏదైనప్పటికీ ప్రపంచ కప్ విజేతగా నిలవడమనేది ఎప్పుడూ ప్రత్యేకమే. 1983లో తొలిసారిగా కపిల్‌దేవ్ సారథ్యంలోని భారత జట్టు వన్డేలలో వరల్డ్ కప్ సాధించినప్పటి నుంచి సామాన్య ప్రజానీకంలో సైతం క్రికెట్ పట్ల, ప్రపంచ కప్ పట్ల పెరిగిన ఆకర్షణ అంతా ఇంతా కాదు. ఆ తర్వాత 20 ఓవర్ల పొట్టి క్రికెట్ వచ్చాక, 2007లో మహేంద్ర సింగ్ ధోనీ సేన తొలి టీ20 వరల్డ్ కప్ మనం దక్కించుకోవడంతో ఇక ఆకాశమే హద్దయింది. 2011లో మరోసారి వన్డేల్లో వరల్డ్ కప్ కైవసం చేసుకున్నాం. లెక్కలు తీస్తే... మనం టీ20 వరల్డ్ కప్ గెలిచి 17 ఏళ్ళయితే, అసలు ఏదో ఒక ఫార్మట్‌లో ప్రపంచ కప్ గెలిచి 13 ఏళ్ళవుతోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించే ఏదో ఒక టోర్నీలో విజేతగా నిలిచి, స్వదేశానికి ట్రోఫీ పట్టుకొచ్చి కూడా కనీసం 11 ఏళ్ళవుతోంది. 2013లో ఇంగ్లండ్‌లో 'ఛాంపియన్స్ ట్రోఫీ' తర్వాత ఐసీసీ పోటీల్లో మనకు మళ్ళీ ట్రోఫీలు దక్కలేదు. ఇన్నాళ్ళకు ఆ కొరత తీరింది. కొన్నేళ్ళుగా విజయావకాశాలు పుష్కలంగా ఉన్న ఫేవరెట్‌గా భారత క్రికెట్ జట్టు రకరకాల టోర్నీలలో బరిలోకి దిగుతోంది. కానీ, ప్రతిసారీ ఏదో ఒక దశలో విఫలమవుతోంది. కోచ్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌ల జోడీ సంగతికే వస్తే, 'వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్స్'లో జట్టును ఫైనల్ దాకా తీసుకెళ్ళినా ఫలితం దక్కలేదు. చివరకు ఏడు నెలల క్రితం గత నవంబర్‌లో జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్ లోనూ మంచి ఫామ్‌లో ఉన్న భారత జట్టు ఆఖరి ఘట్టంలో అహ్మదాబాద్‌లో తడబడింది. ఆ రెండుసార్లూ ఆస్ట్రేలియా చేతిలో ఓడింది. ఈ తాజా టీ20 వరల్డ్ కప్‌లో సైతం మొదటి నుంచి ఓటమి ఎరుగకుండా దూసుకువచ్చిన మన జట్టు శనివారం నాటి ఫైనల్‌లో ఒక దశలో ఓటమి అంచుల దాకా వెళ్ళిపోయింది. ప్రత్యర్థి సౌతాఫ్రికా జట్టు 30 బంతుల్లో 30 పరుగులే చేయాలి. పైగా 6 వికెట్లున్నాయి. ఆ పరిస్థితుల్లో బుమ్రా కట్టుదిట్టమైన బౌలింగ్, ఆల్‌రౌండర్ హార్దిక్‌పాండ్యా తెలివైన ఆట తీరు, బౌండరీ దాటుతున్న బంతిని అద్భుతంగా ఒడిసి పట్టుకొని ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌ను అవుట్ చేసిన సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ మ్యాచ్ దిశను మార్చేశాయి. ఎట్టకేలకు సమష్టి స్ఫూర్తితో ఓటమి కోరల నుంచి కూడా విజయాన్ని అందుకొనే కళలో భారత్ ఆరితేరింది. జట్టు అవసరాలకు తగ్గట్టు భిన్నమైన ఆట శైలిని ఆటగాళ్ళు అవలంబించడం నేర్చుకున్నారు. పోయిన పాత ఫామ్‌ను మళ్ళీ అత్యవసరమైన ఫైనల్‌లో అందుకొని, అవతల వికెట్లు పడిపోతున్నా తడబడకుండా పిచ్ వద్ద పాతుకుపోయి, కోహ్లీ 76 పరుగులు చేసిన తీరు అందుకు మచ్చుతునక. రోహిత్ శర్మ సారథ్యం, అక్షర్ పటేల్ లాంటి ఆల్‌రౌండర్ల ప్రదర్శన, కీలకమైన ఫైనల్‌లో ప్రమాదకరంగా మారిన క్లాసెన్, డేవిడ్ మిల్లర్ లాంటి బ్యాట్స్‌మన్లను ఔట్ చేసిన యువ సీమర్ అర్షదీప్ సింగ్ పరిణతి... ఇలా అన్నీ కలిస్తేనే ఈ ప్రపంచ విజేత పట్టం. దేశంలోనే అత్యంత ప్రీతిపాత్రమైన ఆట... అందులోనూ వరల్డ్‌కప్ విజయం... అర్ధరాత్రి దాటినా సరే దేశమంతటా జనం వీధుల్లోకి వచ్చి మరీ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకొన్నది అందుకే! మన దేశంలోనే కాదు... దేశదేశాల్లో పెరుగుతున్న భారత క్రికెట్ క్రీడాభిమానులకూ ఇది పండుగ వాతావరణం తెచ్చింది. ఒక్కమాటలో, మన దేశం ఇప్పుడు క్రికెట్ సూపర్‌పవర్. ఒకప్పుడు 1970లు – 80లలో బలమైన బ్యాటింగ్, బౌలింగ్ సేనతో వీరవిహారం చేసిన వెస్టిండీస్ జట్టుతో ఇప్పుడు భారత్ ఆటగాళ్ళను విశ్లేషకులు పోలుస్తున్నారంటే ఆశ్చర్యం లేదు. మరి ఇక్కడ నుంచి మన క్రికెట్ ప్రయాణం ఎలా ముందుకు సాగనుందన్నది ఇక కీలకం. కోచ్ ద్రావిడ్ మొదలు కీలక ఆటగాళ్ళ దాకా పలువురి రిటైర్మెంట్‌తో ఒక శకం ముగిసింది. ప్రతిభావంతులైన యువ ఆటగాళ్ళపై గతంలో పెట్టుబడి పెడితేనే ఇప్పుడీ ఫలితాలు వచ్చాయని మర్చిపోరాదు. భవిష్యత్తే లక్ష్యంగా జట్టుకు కొత్త రక్తాన్ని ఎక్కించాలి. కొత్తగా కోచ్ బాధ్యతలు చేపట్టనున్న గౌతమ్ గంభీర్ ఖాళీ అవుతున్న కీలక స్థానాల భర్తీపై దృష్టి పెట్టాలి. మ్యాచ్‌లు ఆడకున్నా ఈ వరల్డ్‌కప్ జట్టులో భాగమైన యశస్వీ జైస్వాల్ సహా పలువురు ప్రతిభావంతుల్ని ఏరి, ఇకపై మరింత సానబెట్టాలి. కొద్ది నెలల్లోనే 2025లో పాకిస్తాన్‌లో జరిగే ఛాంపియన్స్‌ట్రోఫీ నాటికి సర్వసన్నద్ధం కావాలి. ఆ పునర్నిర్మాణానికి తాజా విజయం ఓ బలమైన పునాది.

# అంతా సిద్ధమేనా




భారత న్యాయశాస్త్ర చరిత్రలో మొన్న జూలై 1న ఒక కొత్త అధ్యాయం మొదలైంది. బ్రిటీషు కాలం నాటి నేర చట్టాల స్థానంలో మూడు కొత్త చట్టాలను మోదీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. భారత శిక్షాస్మృతి– 1860, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్– 1973, భారతీయ సాక్ష్యాల చట్టం – 1872... ఈ మూడింటి బదులు 'భారతీయ న్యాయ సంహిత', 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత', 'భారతీయ సాక్ష్య అధినియమ్'లు సోమవారం నుంచి ఆచరణలోకి వచ్చాయి. అయితే, న్యాయకోవిదుల మొదలు సాధారణ కక్షిదారుల వరకు ఈ కొత్త చట్టాలపై భిన్న స్వరాలు వినిపిస్తున్నారు. నేరన్యాయవ్యవస్థను ఆధునికీకరించడంలో ఈ కొత్త చట్టాలు గణనీయమైన ముందడుగు అని కొందరు ప్రశంసిస్తుంటే, మరికొందరు పాతవాటికి పైపై మెరుగులు దిద్ది, అమానుషంగా మార్చారని విమర్శిస్తున్నారు. పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల దాకా అన్నిటా పనితీరును మార్చేసి, సామాన్యులపై పెను ప్రభావం చూపే ఈ శాసనాలపైనే ఇప్పుడు దేశమంతటా చర్చ సాగుతోంది. కొత్త నేర చట్టాల వ్యవహారం సహజంగానే అధికార బీజేపీకీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌కూ మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. వలసవాద పాలన తాలూకు అవశేషాలను వదిలించుకొనే ఈ ప్రయత్నం దేశపురోగతికీ, స్థితిస్థాపకతకూ ప్రతీక అన్నది బీజేపీ మాట. కాంగ్రెస్ మాత్రం గడచిన ప్రభుత్వ హయాంలో పార్లమెంట్‌లో ఏకంగా 146 మంది ప్రతిపక్ష సభ్యులు సస్పెండైన వేళ, కేవలం మూజువాణి ఓటుతో బలవంతాన ఈ చట్టాలకు ఆమోదముద్ర వేశారనీ, పార్లమెంటరీ వ్యవస్థలో ఈ రకమైన 'బుల్‌డోజర్ న్యాయాన్ని' తమ ప్రతిపక్ష కూటమి సహించబోదనీ పేర్కొంది. శతాబ్ద కాలానికి ముందెప్పుడో బ్రిటీషు హయాంలో చేసిన చట్టాలు శిక్షల మీద ప్రధానంగా దృష్టి పెడుతుంటే, ఈ కొత్త చట్టాలు మటుకు అందరికీ న్యాయం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తాయనేది అధికార పక్షం కథనం. కానీ, ఆ మాటలతో ప్రతిపక్షాలే కాదు... చివరకు పలువురు న్యాయశాస్త్ర నిపుణులు సైతం విభేదిస్తుండడం గమనార్హం. ఇంకా చెప్పాలంటే, సరికొత్త శాసనాలు దుర్వినియోగమయ్యే ప్రమాదం ఎంతైనా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి, మారుతున్న సమాజ పరిస్థితులు, అవసరాలకు తగ్గట్టుగా పాతకాలపు చట్టాలను మార్చాలన్న ఆలోచన మంచిదే. ప్రస్తుతం విచారణలోని ఖైదీలు లెక్కకు మిక్కిలిగా జైళ్ళలో మగ్గిపోతున్నారు. అసంఖ్యాకంగా బాధితులు న్యాయం కోసం ఏళ్ళ తరబడి నిరీక్షిస్తున్నారు. లక్షల కొద్దీ కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో నేర న్యాయవ్యవస్థలో సంస్కరణలు అత్యవసరం. అయితే, అందుకు గడచిన మోదీ సర్కార్ హడావిడిగా అనుసరించిన పద్ధతి, తగిన చర్చకు తావివ్వకుండా పార్లమెంట్‌లో చూపిన ఆధిపత్యం, చేసిన మంచి సూచనల్నీ – చెప్పిన అభ్యంతరాలను సైతం పట్టించుకోని తెంపరితనంతోనే అసలు చిక్కంతా! అసలు 2020 జూలైలోనే కేంద్ర హోమ్ శాఖ ఏర్పాటు చేసిన నిపుణుల సంఘం వైవాహిక అత్యాచారం మొదలు కారుణ్య మరణాన్ని చట్టబద్ధం చేయడం, రాజద్రోహ నేరంపై పునస్సమీక్ష లాంటి అనేక అంశాలపై పౌరులకు వివరమైన ప్రశ్నావళిని జారీ చేసింది. అయితే, కరోనా కాలంలోనే సంప్రతింపుల ప్రక్రియలో అధిక భాగం జరిగింది. అడిగిన, ఆశించిన భారీ మార్పులేమీ లేకుండానే కొత్త చట్టాలు వచ్చేశాయి. ఎఫ్‌ఐఆర్ నమోదుకు ముందు ఏకంగా 14 రోజుల పాటు పోలీసు అధికారి ప్రాథమిక దర్యాప్తు చేయవచ్చనడం, పోలీసు కస్టడీ కాలవ్యవధిని 15 రోజుల నుంచి అనేక వారాలు పెంచేయడం, చేతులకు బేడీలు సహా కొన్ని అంశాల్లో పోలీసులకు అపరిమిత అధికారాలు కట్టబెట్టడం లాంటివి ఇప్పటికే వివాదాస్పదమయ్యాయి. అలాగని కొత్త చట్టాల్లో ఏ మంచీ లేదనలేం.

కొన్ని ముందడుగులు పడ్డాయి. కొన్ని రకాల నేరాల్లో శిక్షకు ప్రత్యామ్నాయంగా సామాజిక సేవ చేయడాన్ని ప్రవేశపెట్టారు. అలాగే, వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా విచారణలకూ వీలు కల్పించారు. త్వరితగతిన విచారణలు పూర్తయ్యేలా నిర్ణీత కాలవ్యవధులను నిర్ణయించడం మరో మంచి ప్రయత్నం. అయితే, చట్టాలకు అన్ని ప్రాంతాలకు అర్థమయ్యే ఇంగ్లీష్ పేర్లు పెట్టనే లేదు. ప్రాంతీయ భాషల్లో అనువాదం పూర్తి కానేలేదు. రాష్ట్రాలు స్థానికంగా అవసరమైన మార్పులు చేసుకోవచ్చంటున్నా, చిక్కులున్నాయి. ఏమైనా, కొత్త చట్టాల అమలు సైతం సవాలే. దశాబ్దాలుగా అలవాటైపోయిన సెక్షన్లు, చట్టాలను ఒక్కసారిగా మార్చేయడం ఇతర సమస్యలు తెచ్చింది. ఏ నేరానికి ఏ సెక్షన్ ఎంతమేరకు వర్తిస్తుందో ఇప్పటికిప్పుడు చటుక్కున అర్థం కాని పరిస్థితి. పోలీసు, న్యాయ వ్యవస్థలు కొత్త పద్ధతులకు ఏ మేరకు సుశిక్షితమైనదీ చెప్పలేం. అన్నీ అర్థమై, అలవాటయ్యే వరకు చట్టాల అమలు సంస్థలు, జడ్జీలు, లాయర్ల నుంచి కక్షిదారుల వరకు అందరికీ గందరగోళమే. అలాగే జూలై 1కి ముందు కేసులను పాత చట్టాలతో, ఆ తరువాతి కేసులను కొత్త చట్టాలతో విచారించాల్సి ఉంటుంది. ఇప్పటికీ లక్షల కొద్దీ పాత కేసులు పెండింగ్‌లో ఉన్నందున చాలాకాలం రెండు రకాల చట్టాలనూ అనుసరించాల్సి వస్తుంది. ఇది మరో పెద్ద చిక్కు. అలాగే, ఏ చట్టాలైనా వ్యక్తిగత స్వేచ్ఛ, పౌరహక్కులకు అండగా నిలిస్తేనే వాటికి విలువ. కొత్త చట్టాలపై ఆ విషయంలోనూ అనేక అనుమానాలున్నాయి. కాబట్టి వీటిపై పార్లమెంట్‌లోనే కాదు... పౌర సమాజంలోనూ విస్తృత చర్చ జరగనివ్వాలి. ఆ స్వరాలకు పాలకులు చెవి ఒగ్గాలి. లోపాలను సరిచేయాలి. వ్యవస్థలో సంస్కరణ ఒక్కరోజులో, ఒక్కసారిగా జరిగేది కాదని గుర్తించి, మార్పులు చేర్పులతో సాగాలి. అందుకిది మొదటి అడుగు అవ్వాలి.